షణ్ముఖ SHANMUKHAVELUGU APTEL 16448

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక

సంపుటి : 1 సంచిక : 201 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం04 జూన్ 2024 పేజీలు 8 : వెల 3/- ఒంగోలు

VOLUME : 01 ISSUE : 198 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Saturday 1 June 2024 PAGES : 8 PRICE : 3/-

## స్టాక్ మార్కెట్ల కొత్త రికార్డు

### భారీ లాభాలు నమోదు చేసిన సూచీలు



ముంబయి,జూన్3(షణ్ముఖ వెలుగు):
దేశీయ స్టాక్ మార్కెట్లు భారీ లాభాల్లో ముగిశాయి. మళ్లీ మోడీ ప్రభుత్వం ఖాయమన్న ఎగ్జిట్ పోల్ ఫలితాల నేపథ్యంలో మార్కెట్లలో జోష్ కనిపించింది. ఉదయం లాభాలతొఓ మొదలై భారీ లాభాలతో ముగించాయి. సోమవారం నాటి ట్రేడింగ్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేశాయి. కేంద్రంలో భాజపా నేతృత్వంలోని ఎన్డీయే కూటమి మరోసారి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతోందన్న ఎగ్జిట్ పోల్స్

మిగతా 2లో..

# నరాలు తెగే ఉత్కంఠ..

ఏపీలో నెక్స్ట్ సీఎం ఎవరు ? వైసీపీ అధికారాన్ని నిలుపుకుంటుందా ? కూటమి పార్టీలు కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయా ? లోక్ సభ ఎన్నికల ఫలితాలు ఒకవైపైతే.. ఏపీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు మరోవైపు. ఈ రణరంగంలో గెలిచేదెవరు ? ప్రతిపక్షంలో నిలిచేదెవరు? కౌంట్ డౌన్ గడియారం ఆగడంతో ఆరంభమయ్యే ఓట్ల లెక్కింపుల ప్రక్రియలో అధికారంలోకి వచ్చేదెవరో తేలనుంది. అంతవరకూ గుండెను అరచేత్తే పట్టుకుని కూర్చోవాల్సిందే.

- ఎన్నికల కౌంటింగ్‌కు ఏర్పాట్లు పూర్తి
- ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్
- 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు
- రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్ల నియామకం
- లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్
- అదనపు ఏఎంట్‌ను నియమించుకునే వెసులుబాటు
- ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా వెల్లడి

నరాలు తెగే ఉత్కరంకు మరికొద్ది గంటల్లో తెరపడనుంది. దేశవ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలు-2024, ఆంధ్రప్రదేశ్, ఫలితాలు నేడు రానున్నాయి.ఏప్రిల్ 19 నుంచి జూన్ 1 వరకు ఏడు విడతల్లో లోక్ సభ ఎన్నికలు,మే 13న ఏపీలో పార్లమెంట్ ఎన్నికలతో పాటు అసెంబ్లీ ఎన్నికలు కూడా జరిగిన విషయం తెలిసిందే. దీంతో ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. దేశవ్యాప్తంగా ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేసింది. ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపు మొదలవుతుందని ప్రకటించారు. ఉదయం 8.30 గంటల నుంచి ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్ల కౌంటింగ్ ప్రక్రియ మొదలవుతుందని వివరించారు. మధ్యాహ్నం 12 నుంచి 1 గంట లోపు ఫలితాలపై ఓ అంచనా వస్తుందని ఆయన అంచనా వేశారు. దేశంలో మొత్తం 543 లోక్‌సభ స్థానాలుండగా గుజరాత్‌లోని సూరత్ లోక్‌సభ స్థానం బీజేపీకి ఏకగ్రీవం అయింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా 542లోక్‌సభ స్థానాలకే పోలింగ్ జరగింది. లోక్ సభ ఫలితాలతో పాటు ఏపీ,ఒడిషా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడనున్నాయి. వీటితో పాటు వివిధ రాష్ట్రాల్లో 25 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉపఎన్నికల ఫలితాలు జూన్ 4నే వెలువడనున్నాయి. ఈ నేపథ్యంలో కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడు అంచెల భద్రతా ఏర్పాట్లు చేశారు. కేంద్ర పారామిలటరీ బలగాలతో పాటు ఆయా రాష్ట్రాల పోలీసులను మోహరించారు.

## ఎపిలో ఫలితాలపై సర్వత్రా ఉత్కంఠ

### తొలిఫలితం నరసాపురం, కొవ్వూరు

### 13 రౌండ్ల కారణంగా త్వరగా ఫలితం

అమరావతి,జూన్3(షణ్ముఖ వెలుగు):
ఆంధ్రప్రదేశ్‌లో సార్వత్రిక ఎన్నికల ఓట్లతోపాటు.. అసెంబ్లీ ఎన్నికల ఓట్లను సైతం మంగళవారం లెక్కించనున్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, కోవ్వూరు అసెంబ్లీ స్థానాలు ప్రకటన వెలువడనుంది. ఉదయం 8.00 గంటలకు ఓట్ల లెక్కింపు పక్రియ ప్రారంభం కానుంది. అందులోభాగంగా తొలుత పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించనున్నారు. అనంతరం 8.30 గంటలకు ఈవీఎంల కౌంటింగ్ ప్రారంభించనున్నారు. అయితే రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాల నుంచి 2,387 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. అలాగే 25 లోక్‌సభ స్థానాల నుంచి 454 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. ఇక తిరుపతి అసెంబ్లీ స్థానం నుంచి అత్యధికంగా 46 మంది అభ్యర్థులు బరిలో నిలువగా..

మిగతా 2లో..





అవాంఛనీయ ఘటనలు జరక్కుండా

## పక్కా చర్యలు

### కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీగా బలగాల మోహరింపు

- మద్యం దుకాణాల మూసివేతకు ఆదేశాలు
- సోషల్ మీడియా వేదికగా హెచ్చరికలు
- బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు
- నిరంతరం నిఘా పెట్టామని తెలిపిన డిజిపి

అమరావతి,జూన్3(షణ్ముఖ వెలుగు):
దేశవ్యాప్తంగా మంగళవారం కౌంటింగ్ జరగనుంది.. సాయంత్రం నాటికి పూర్తిస్థాయిలో ఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపుతోంది.. అయతే.. ఎన్నికల పోలింగ్ అనంతరం జరిగిన హింసతో ఏపీవ్యాప్తంగా పెద్దఎత్తున కేంద్ర బలగాల మోహరించారు.



ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పకడ్బందీగా చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో కౌటింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరక్కుండా పక్కా చర్యలు చేపట్టారు. భారీగా బలగాలను మొహరించారు. ప్రతి నియోజకవర్గంలో ప్రత్యేక స్ట్రైకింగ్ ఫోర్స్‌లు ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర 144 సెక్షన్, పోలీస్ యాక్ట్ అమలు చేస్తున్నారు. అంతేకాకుండా.. సీఎం జగన్, చంద్రబాబు నివాసాలు, పార్టీల ఆఫీసుల దగ్గర భద్రత పెంచారు. ఏపీవ్యాప్తంగా కొనసాగుతున్న కార్డన్ సెర్చ్ నిర్వహించి.. రౌడీషీటర్ల బైండోవర్,

మిగతా 2లో..

## నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర

- తేలనున్న ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు
- తేలనున్న ఇండియా కూటిమి బలం
- దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టు




న్యూఢిల్లీ,జూన్3(షణ్ముఖ వెలుగు):
నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర పడనుంది. అలాగే ఎన్‌డిఎ పక్షాల బలాబలాలు తేలనున్నాయి. ఏ రాష్టరంలో ఎవరు బలంగా అవతరించారో కూడా తేలనుంది. ఇండియా కూటిమి బలం ఎంతో కూడా వెల్లడి కానుంది. అలాగే కాంగ్రెస్ అసలు బలం కూడా వెల్లడి కానుంది. కాంగ్రెస్ నేతలు ప్రియాంక, రాముల్ ప్రచారాలు ఏ మేరకు సీట్లు సంపాదించి పెట్టాయన్నది చూడాలి. దక్షిణాదిలో పెరగనున్న బిజెపి పట్టుసార్వత్రిక ఎన్నికల ఫలితాల ఉత్కంఠకు నేడు తెరపడనుంది. ఎగ్జిట్ పోల్ ఫలితాలు ఎలావున్నా...మంగళవారం అసలు

మిగతా 2లో..


## ఓటింగ్‌లో ప్రపంచ రికార్డు ..

- ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య పక్రియ
- ఈ ఎన్నికల్లో ఓటేసిన 64.2కోట్ల మంది భారతీయులు
- ఓటేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపిన ఈ సి
- 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కు వినియోగం
- కేంద్ర ఎన్నికల ప్రధానాధికారి రాజీవ్‌కుమార్ వెల్లడి
- భారత ఎన్నికల ఫలితాలపై సర్వత్రా ఆసక్తి
- ప్రత్యేకంగా కవరేజ్ చేస్తున్న అంతర్జాతీయ మీడియా



న్యూఢిల్లీ,జూన్3(షణ్ముఖ వెలుగు):
ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య పక్రియను విజయవంతంగా నిర్వహించినట్లు కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ తెలిపారు. ఈ ఎన్నికల్లో

మిగతా 2లో..



## జోక్యం చేసుకోలేం

### పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారం..

- ఇసి నిర్ణయాలపై జోక్యం చేసుకోలేమన్న సుప్రీం
- వైరాపా పిటిషన్‌ను తోసిపుచ్చిన న్యాయస్థానం

న్యూఢిల్లీ,జూన్3(షణ్ముఖ వెలుగు):
వైకాపాకు మరో ఎదురుదెబ్బ తగలింది. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు వ్యవహారంలో ఇసి నిర్ణయాలపై జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేంద్ర ఎన్నికల సంఘం నియమాలపై జోక్యం చేసుకోబోమన్న హైకోర్టు డివిజన్ బెంచ్ ఉత్వర్వులపై వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన

మిగతా 2లో..

## ఎమ్మెల్యే పిన్నెల్లికి సుప్రీం షాక్

### కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లకుండా ఆంక్షలు

న్యూఢిల్లీ,జూన్3(షణ్ముఖ వెలుగు):
వైకాపాకు చెందిన మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి సుప్రీంకోర్టు షాక్ ఇచ్చింది. ఆయనపై ఆంక్షలు విధించింది. ఓట్ల లెక్కింపు రోజు కౌంటింగ్ కేంద్రంలోకి పిన్నెల్లి వెళ్లొద్దని ఆదేశించింది. పాల్వాయిగేటు తెదేపా పోలింగ్

మిగతా 2లో..

అమూల్ పాలధరలు

## పెంపు

### లీటర్‌కు 2లు పెంచుతూ ఉత్తర్వులు

అహ్మదాబాద్,జూన్3(షణ్ముఖ వెలుగు):
గుజరాత్‌కు చెందిన పాల కంపెనీ అమూల్ మరో సారి ధరలు పెంచింది. అన్ని రకాల ఉత్పత్తులపై రూ.2 మేర ధరలు పెంచినట్లు 'అమూల్' బ్రాండ్ తో డెయిరీ ఉత్పత్తులను విక్రయిస్తున్న గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్

మిగతా 2లో..



## కచ్చితంగా వైసీపీ పార్టీదే అధికారం

### ఏపీ ఫలితాలపై పరిపూర్ణానంద జోస్యం

అమరావతి,జూన్3(షణ్ముఖ వెలుగు):
ఏపీ ఎన్నికల ఫలితాలపై కాకినాడ శ్రీపీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామీజీ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రెండోసారి సీఎం పదవిని వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడటారని జోస్యం చెప్పారు పరిపూర్ణానంద స్వామిజీ. అటు దేశంలో ఎన్డీఏ కూటమి మరోసారి అధికారం



## అప్రమంత్తంగా ఉండండి..

### వైసీపీ కౌంటింగ్ ఏజెంట్లకు సీఎం జగన్ కీలక సూచనలు

అమరావతి,జూన్3(షణ్ముఖ వెలుగు):
ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల ఫలితాలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. మరికొన్ని గంటల్లో నాయకుల భవితవ్యం బయటపడనుంది. ఈ నేపథ్యంలో ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఎక్స్ వేదికగా ఒక సందేశాన్ని అందించారు. ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ కార్యకర్తలందరూ గొప్ప పోరాట స్ఫూర్తిని చాటారన్నారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ ప్రక్రియలో కూడా అదే స్ఫూర్తిని కొనసాగించాలని పిలుపునిచ్చారు. ప్రజలు తమకు వేసిన ప్రతి ఓటును వైఎస్ఆర్సీపీ ఖాతాలో పడేలా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. తద్వారా తమ పార్టీకి అఖండ విజయాన్ని చేకూరుస్తారని ఆశిస్తున్నానన్నారు. ఇదిలా ఉంటే ఏపీలో జరిగిన అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో వైఎస్ఆర్సీపీ విజయం సాధిస్తుందని స్థానిక సర్వేలు ఎగ్జిట్ పోల్స్ ను వెలువరించాయి.

మిగతా 2లో..



## సిఎం.. సిఎం..

- ఎన్టీఆర్ భవన్‌కు చంద్రబాబు రాక
- సిఎం.. సిఎం అంటూ కార్యకర్తల నినాదాలు
- శక్తిని ఒక్కరోజు దాచుకుందామని సూచన
- ట్విట్టర్‌లో సైకిల్‌పై ఉన్న ఫోటో షేర్
- కౌంటింగ్ కేంద్రాల్లో అప్రమత్తంగా ఉండండి
- ఏజెంట్లతో మరోమారు టెలి కాన్ఫరెన్స్‌లో బాబు

అమరావతి,జూన్3(షణ్ముఖ వెలుగు):
తెదేపా అధినేత చంద్రబాబు రాకతో మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో సందడి నెలకొంది. పోలింగ్ ముగిశాక తొలిసారి పార్టీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు నేతలు ఘన స్వాగతం పలికారు. ముందస్తు శుభాకాంక్షలు తెలిపారు. ఒక్కసారిగా సీఎం సీఎం నినాదాలతో ఎన్టీఆర్ భవన్ మార్మోగిపోయింది. సంబరాలు రేపు చేసుకుందామని.. శక్తిని అప్పుడే ఖర్చు చేసుకోవద్దంటూ శ్రేణులతో చంద్రబాబు చమత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ బ్యాకాఫీస్‌లో పనిచేసిన నేతలను చంద్రబాబు అభినందించారు. సైకిల్ దినోత్సవం సందర్భంగా తెదేపా అధినేత చంద్రబాబు ట్విటర్‌లో తాను సైకిల్ తొక్కుతున్న ఫొటోను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలియజేశారు. తెదేపా గుర్తు కూడా సైకిల్ కావడంతో.. సైక్లింగ్ వ్యక్తులకు, సమాజానికి మంచిదని

మిగతా 2లో..

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారుల దాడులు..

### రూ, 45000 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ కె,వెంకట నర్సిరెడ్డి..

షణ్ముఖ వెలుగు మేడ్చల్ ప్రతినిధి జూన్ 03
మేడ్చల్ కలెక్టరేట్‌లో 45 వేల రూపాయలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన మేడ్చల్ జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట నర్సిరెడ్డి సోమవారం ఏసీబీ అధికారులకు పట్టుబడ్డాడు...అవినీతి నిరోధక శాఖ ఏసీబీ డీఎస్పీ ఆనంద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... కూకట్ పల్లి ప్రాంతం ఎల్లమ్మ బండకు చెందిన కేతావత్ రమేష్ రూపాయలు 53 లక్షలతో కొనుగోలు చేసి తన టిప్పర్ వాహనానికి ఎస్సీ ఎస్టీ కోటా కింద స్కీం రాయితీ వర్తింప చేయాలని అధికారులను కోరారు.

మిగతా 2లో..



## ఏపీలోకి ప్రవేశించిన నైరుతి రుతుపనాలు

- పలు జిల్లాల్లో విస్తారంగా వర్షాలు
- అనంతపురం జిల్లాలో భారీ వర్షం..



- పొంగి ప్రవహిస్తున్న వాగులు, వంకలు
- భారీగా దెబ్బతిన్న మొక్కజొన్న, పత్తి పంటలు

అమరావతి,జూన్3(షణ్ముఖ వెలుగు):
ఏపీ ప్రజలకు చల్లని కబురు చెప్పింది వాతావరణ శాఖ.. ఇప్పటి వరకు వేడి, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోయారు. ఇక ఏపీలో నైరుతి రుతుపవనాలు ప్రవేశించాయి. వీటి ప్రభావంతో పలు ప్రాంతాల్లో వానలు దంచికొడుతున్నాయి. ఆంధ్రప్రదేశ్ లో నైరుతి రుతుపవనాలు ప్రవేశించడం వల్ల వాతావరణంలో మార్పులు ఏర్పడినట్లు

మిగతా 2లో..

# జోక్యం చేసుకోలేం

అత్యున్నత న్యాయస్థానం.. ఆ పార్టీ పిటిషన్‌ను తోసిపుచ్చింది. పోస్టల్ బ్యాలెట్ల ఓటరు డిక్లరేషన్‌కు సంబంధించిన 'ఫాం-13ఏ' పై అటెస్టింగ్ అధికారి సంతకం ఉంటే చాలు, ఆయన పేరు, హోదా, అధికారిక ముద్ర (సీలు) లేకపోయినా ఆ ఓట్లు చెల్లుబాటవుతాయంటూ కేంద్ర ఎన్నికల సంఘం మే 30న జారీచేసిన ఉత్తర్వులపై వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈ కేసులో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ ఆ పార్టీ ఆదివారం సుప్రీంకోర్టులో ఎస్ఎల్‌పీ దాఖలు చేసింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలని కోరుతూ ఆ పార్టీ దాఖలు చేసిన రిట్ పిటిషన్‌పై విచారించిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు అధికార పార్టీ వాదనలను తిరస్కరిస్తూ జూన్ 1న తీర్పు చెప్పింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమైన తర్వాత అందులో జోక్యం చేసుకోవడానికి వీల్లేదని, పిటిషనర్‌కు ఏదైనా అభ్యంతరం ఉంటే ఎన్నికల పిటిషన్ దాఖలు చేసుకోవచ్చని స్వేచ్ఛనిస్తూ జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ న్యాపతి విజయ్‌లతో కూడిన హైకోర్టు ధర్మాసనం తీర్పునిచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ వైకాపా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. పోస్టల్ బ్యాలెట్ల వ్యవహారంలో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఇదే అంశంపై విశాఖ తూర్పు తెదేపా ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు సుప్రీంకోర్టులో కేవియట్ దాఖలు చేశారు. ఈ కేసులో ఏదైనా ఉత్తర్వులు జారీచేసే ముందు కోర్టు తన వాదనలు కూడా వినాలని కోరుతూ ఆయన ఈ పిటిషన్ ÷ల్ చేశారు.

# ఎమ్మెల్యే పిన్నెల్లికి సుప్రీం షాక్

మొదటిపేజీ తరువాయి..

ఏజెంట్ నంబూరి శేషగిరిరావు ఇటీవల దాఖలు చేసిన పిటిషన్లపై న్యాయస్థానం విచారణ జరిపింది. అనంతరం సుప్రీంకోర్టు ఈ ఆదేశాలు జారీ చేసింది. ఈనెల 6 వరకు పిన్నెల్లిని అరెస్టు చేయొద్దంటూ హైకోర్టు ఇచ్చిన వెసులుబాటు ఎత్తివేయాలని శేషగిరిరావు పిటిషన్లలో పేర్కొన్నారు. ఈవీఎం ధ్వంసంతో పాటు హత్యాయత్నం చేశారని.. తనకు ప్రాణహాని ఉందని తెలిపారు. కౌంటింగ్ రోజు కూడా ఆయన హింసకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు. మరోవైపు చంద్రగిరి వైకాపా అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. చంద్రగిరి నియోజకవర్గంలో ఫారం 17ఏ, ఇతర డాక్యుమెంట్ల విషయాన్ని మరోసారి పరిశీలించాలని.. నాలుగు కేంద్రాల్లో రీపోలింగ్ జరపాలని ఆయన పిటిషన్ వేశారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం తాము జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. దీనిలో జోక్యం చేసుకునేందుకు కారణాలేమీ కనిపించట్లేదని పేర్కొంది. పోలింగ్ రోజు చంద్రగిరి నియోజకవర్గంలో నాలుగు పోలింగ్ బూత్‌లో అక్రమాలు జరిగాయని మోహిత్ రెడ్డి తన పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ ఆయన పిటిషన్ దాఖలు చేశారు.

# స్టాక్ మార్కెట్ల కొత్త రికార్డు

మొదటిపేజీ తరువాయి..

అంచనాలతో దలాల్ స్ట్రీట్‌లో బుల్ రంకెలేసింది. దీనికి జీడీపీ గణాంకాలు, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు తోడవ్వడం మరింత బూస్ట్ ఇచ్చింది. దీంతో ఆరంభం నుంచి మార్కెట్లు ముగిసేవరకు అదే దూకుడు కొనసాగింది. సూచీల లాభాల పరుగుకు రికార్డులు బద్ధలయ్యాయి. మునుపెన్నడూ చూడని సరికొత్త గరిష్ఠాలను సూచీలు నమోదు చేశాయి. సెన్సెక్స్ తొలిసారి 76,400 మార్కును అందుకోగా.. నిఫ్టీ సైతం 23,200 ఎగువన ముగిసింది. మదుపరుల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.12.50 లక్షల కోట్ల మేర పెరిగింది. సెన్సెక్స్ ఉదయం 76,583.29 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలోనే దాదాపు 2,700 పాయింట్లు లాభంతో ప్రారంభమవడంతో ఈ ఉత్సాహం కాసేపే అనుకున్నారు. కానీ ఎక్కడా తగ్గేదేలా అన్నట్లుగా దూకుడు సాగింది. ఇంట్రాడేలో 76738.89 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరికి 2,507 పాయింట్ల లాభంతో 76,468.78 వద్ద ముగిసింది. నిఫ్టీ 733.20 పాయింట్ల లాభంతో 24,263.90 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.14గా ఉంది. సెన్సెక్స్‌లో హెచ్‌సీఎల్ టెక్, సన్‌ఫార్మా, ఏషియన్ పెయింట్స్, నెస్లే ఇండియా, ఇన్ఫోసిస్ షేర్లు మినహా అన్ని షేర్లూ లాభాల్లో ముగిశాయి. ముఖ్యంగా ఎన్టీపీసీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఎల్ అండ్‌టీ, యాక్సిస్ బ్యాంక్ భారీ లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.71 డాలర్ల వద్ద కొనసాగు తుండగా.. బంగారం ఔన్సు ధర 2,349 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. సోమవారం నాటి ట్రేడింగ్‌లో అదానీ గ్రూప్ స్టాక్స్ పరుగులు తీశాయి. ఆ గ్రూప్‌నకు చెందిన 10 లిస్టెడ్ కంపెనీలూ లాభాల్లో ముగిశాయి. అదానీ పవర్ అత్యధికంగా 16 శాతం మేర లాభపడింది. అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ 10.61, అదానీ ఎనర్జీ సొల్యూషన్స్ 9.15 శాతం చొప్పున లాభపడ్డాయి. మిగిలిన స్టాక్స్ కూడా 3-8 శాతం మధ్య లాభపడ్డాయి.

## అవాంఛనీయ ఘటనలు జరక్కుండా

# పక్కా చర్యలు

మొదటిపేజీ తరువాయి..

పలువురిపై నగర బహిష్కరణ వేటు వేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో నిఘా, సీసీ కెమెరాలతో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. కౌంటింగ్ తర్వాత కూడా 20 కంపెనీల బలగాలతో భద్రతను ఏర్పాటు చేశారు. పోలింగ్ రోజున జరిగిన అల్లర్లు పునరావృతం కాకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఏపీలో కౌంటింగ్‌కు దాదాపు 90వేల మందిని మోహరించింది ఈసీ. సుమారు 60వేల మంది సివిల్ పోలీసులను? 8వేల మంది సాయుధ బలగాలను మరో 20వేల మంది సిబ్బందిని రంగం లోకి దించింది. 45వేల 960మంది ఏపీ స్టేట్ పోలీసులకు తోడుగా 3500మంది కర్నాటక పోలీసులు, 4500 మంది తమిళనాడు పోలీసులు రేపు బందోబస్తులో ఉండనున్నారు. అలాగే, 1622మంది హోంగార్డులు, 3366మంది ఇతర పోలీస్ సిబ్బంది కౌంటింగ్ సెక్యూరిటీ విధుల్లో ఉంటారు. వీళ్లకు తోడుగా మరో 18,609మందిని మోహరించింది ఈసీ. ఇందులో 3010మంది ఎన్‌సీసీ, 13వేల739మంది ఎన్ఎస్ఎస్ సిబ్బంది, 1614మంది ఎక్స్ సర్వీస్‌మెన్, 246మంది రిటైర్డ్ పోలీస్ సిబ్బంది విధుల్లో ఉంటారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 ప్రాంతాల్లో 375 కౌంటింగ్ హాల్స్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం 8గంటలకు పోస్టల్ బ్యాలెట్‌తో కౌంటింగ్ ప్రారంభం కానుంది. ఉదయం 8:30కి ఈవీఎమ్స్ కౌంటింగ్ ప్రారంభంకానుంది. అసెంబ్లీ, పార్లమెంట్ ఓట్ల కౌంటింగ్‌కు 350 హాల్స్ ఏర్పాటు చేశారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపునకు 75 హాల్స్ ఏర్పాటు చేశారు. అభ్యర్థుల సమక్షంలో ఇవాళ ఎన్నికల అధికారులు స్టాం÷-రగ్ రూమ్స్‌ను తెరవనున్నారు. అనంతరం పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలించనున్నారు. కౌంటింగ్ కేంద్రాల దగ్గర మూడంచెల భద్రతను ఏర్పాటు చేశారు. రేపు రాష్ట్రవ్యాప్తంగా 144 సెక్షన్ అమలు చేయడంతోపాటు.. మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు బంద్ చేయనున్నారు. అయితే.. కొన్ని జిల్లాల్లో బుధవారం వరకు మద్యం దుకాణాలు మూసివేయనున్నారు. ఫలితాల ప్రకటన తర్వాత ఊరేగింపులు, ర్యాలీలకు ఈసీ అనుమతి నిరాకరించింది. సోషల్ మీడియా వేదికగా బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఏపీ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా హెచ్చరించారు. సోషల్ మీడియా పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని డీజీపీ స్పష్టం చేశారు. కౌంటింగ్ తర్వాత మీ అంతు చూస్తామంటూ కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియా వేదికగా ప్రత్యర్థి శిబిరాలకు సవాలు విసురుతూ సమాజంలో అశాంతి సృష్టిస్తున్నారన్నారు. మరి కొందరు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ఉద్రిక్తలు సృష్టిస్తున్నారని.. అలాంటి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని హరీష్ కుమార్ గెప్తా హెచ్చరించారు. వారిపై ఐటీ యాక్ట్ కింద కేసులు నమోదు చేస్తామని డీజీపీ హెచ్చరించారు. రౌడీ షీట్లు ఓపెన్ చేయటం, పీడీ యాక్ట్ ప్రయోగించడం వంటి కఠిన చర్యలు ఉంటాయని డీజీపీ హెచ్చరించారు. ఉద్రిక్తత సృష్టించే పోస్టులు ఎవరి ప్రోద్భలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామని ఏపీ డీజీపీ తెలిపారు. వారిని కూడా ఉపేక్షించబోమని హెచ్చరించారు. ఆ పోస్టులను, ఫోటోలను, వీడియోలను వాట్సాప్ స్టేటస్‌గా పెట్టుకోవడం లేదా షేర్ చేయడం కూడా నిషిద్ధమన్నారు. గ్రూప్ అడ్మిన్‌లు కూడా అటువంటి వాటిని ప్రోత్సహించ కూడదన్నారు. ఈ మేరకు మంగళగిరిలోని డిజిపి కార్యాలయంలో ఆయన పత్రికా ప్రకటనను విడుదల చేశారు. అట్టి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డిజిపి హరీష్ కుమార్ గుప్తా పేర్కొన్నారు. అట్టి పోస్టులు ఎవరి ప్రోద్భలంతో పెడుతున్నారో కూడా విచారణ చేస్తామనీ, అట్టివారిని కూడా ఉపేక్షించబోమని హెచ్చరించారు. పోస్టులపై పోలీస్ శాఖ నిరంతర నిఘా ఉంటుందనే విషయాన్ని గుర్తించుకోవాలని హితవు పలికారు.

# ఓటింగ్‌లో ప్రపంచ రికార్డు ..

మొదటిపేజీ తరువాయి..

64.2 కోట్ల మంది ఓటు వేయడంతో మనం ప్రపంచ రికార్డు సృష్టించినట్లు వెల్లడించారు. మంగళవారం వెలువడనున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం యావత్ దేశం ఉత్కంఠగా ఎదురుచూస్తోంది. ఈ సమయంలో కేంద్ర ఎన్నికల సంఘం సోమవారం ప్రత్యేకంగా మీడియా సమావేశం ఏర్పాటుచేసింది. ఎన్నికల ముగింపుపై ఈసీ ఇటువంటి సమావేశాన్ని ఏర్పాటుచేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈసందర్భంగా కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి రాజీవ్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో చరిత్రాత్మక ఎన్నికలు జరిగాయని రాజీవ్‌కుమార్ అన్నారు. ఓటింగ్‌లో భారత్ వరల్డ్ రికార్డు సృష్టించిందని తెలిపారు. ఓటేసిన ప్రతి ఒక్కరికీ మేం ధన్యవాదాలు చెబుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్, మహిళా ఓటర్లకు సెల్యూట్ చేశారు. దేశవ్యాప్తంగా 64.20 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని సీఈసీ రాజీవ్‌కుమార్ తెలిపారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ అని పేర్కొన్నారు. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ అని చెప్పారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారని తెలిపారు. 31.2 కోట్ల మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని చెప్పారు. ఈ ఎన్నికలను 68,763 బృందాలు పర్యవేక్షించాయని.. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4 లక్షల వాహనాలను ఉపయోగించామని తెలిపారు. 27 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదని చెప్పారు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కి తగ్గిందన్నారు. అందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల పోలింగ్ జరిగిందని తెలిపారు. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైందని సీఈసీ తెలిపారు. అక్కడ 58.58 శాతం మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. ఇక ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నామని వెల్లడించారు. రూ.10వేల కోట్ల నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయని పేర్కొన్నారు. తాజా ఎన్నికల్లో మొత్తం 64.2 కోట్ల మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. జీ7 దేశాల్లోని మొత్తం ఓటర్ల కంటే ఈ సంఖ్య 1.5 రెట్లు ఎక్కువ. ఐరోపా సమాఖ్యలోని 27 దేశాల ఓటర్ల కంటే 2.5 రెట్లు ఎక్కువ కావడం విశేషం.

ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు పోటెత్తారు. 31.2 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో మహిళా ఓటర్లకు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎన్నికల ప్రక్రియ ఇదే. 1.5కోట్ల మంది పోలింగ్, సెక్యూరిటీ సిబ్బంది విధులు నిర్వర్తించారు. 68,763 బృందాలు ఈ ఎన్నికలను పర్యవేక్షించాయి. 135 ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తెచ్చాం. ఎన్నికల ఏర్పాట్ల కోసం 4లక్షల వాహనాలను ఉపయోగించాం. 27 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో రీపోలింగ్ అవసరం రాలేదు. గత ఎన్నికల్లో 540 చోట్ల రీపోలింగ్ నిర్వహించగా.. ఈసారి ఆ సంఖ్య 39కు తగ్గింది. ఇందులో కేవలం రెండు రాష్ట్రాల్లోనే 25 చోట్ల రీపోలింగ్ జరిగింది. గత నాలుగు దశాబ్దాలతో పోలిస్తే జమ్మూకశ్మీర్‌లో అత్యధిక ఓటింగ్ శాతం నమోదైంది. మొత్తం అక్కడ 58.58శాతం ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. కశ్మీర్ లోయలో 51.05శాతం పోలింగ్ నమోదైంది. ఎన్నికల్లో నగదు ప్రవాహాన్ని విజయవంతంగా అడ్డుకున్నాం. రూ.10వేల కోట్ల విలువైన నగదు, కానుకలు, డ్రగ్స్, మద్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు స్వాధీనం చేసుకున్నాయి. 2019లో ఈ సంఖ్య రూ.3,500కోట్లుగా ఉంది. ఈ ఎన్నికల సమయంలో సీ-విజిల్ యాప్‌లో 4.56 లక్షల ఫిర్యాదులు వచ్చాయి. వీటిల్లో 99.9శాతం ఫిర్యాదులను పరిష్కరించాం. ఇందులో 87.5శాతం వాటికి 100 నిమిషాల్లోపే పరిష్కారం చూపాం. డీప్‌ఫేక్ వీడియోలను నిలువరించాం. ఇక, జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపుపై ఈసీ స్పందించారు. కౌంటింగ్ ప్రక్రియ చాలా పటిష్ఠంగా జరగనున్నట్లు తెలిపారు. భారత ఎన్నికల ప్రక్రియల ప్రధాన ఘట్టమైన ఓట్ల లెక్కింపుపై ఇప్పుడు అంతా ఆసక్తిగా గమనిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా 60కిపైగా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యమైన భారత్‌లో జరుగుతున్న సార్వత్రిక సంగ్రామం పరిణామాలనూ యావత్ ప్రపంచం ఆసక్తిగా పరిశీలిస్తోంది. సాధారణంగా ఇక్కడి వ్యవహారాలపై అంత ప్రాధాన్యమివ్వని పాశ్చాత్య మీడియా..తాజా ఎన్నికలకు మాత్రం ప్రత్యేకంగా కవరేజీ ఇవ్వడం గమనార్హం. ఇండో-పసిఫిక్‌లో దిల్లీ కీలకం కావడం, ప్రపంచ ఆర్థిక శక్తిగా రూపాంతరం చెందుతుండటం, అంతర్జాతీయ వేదికలపై తన వాదనలు భారత్ బలంగా వినిపించడం వంటివి ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించాయి. దీంతో ఎన్నికల కసరత్తు మొదలు.. ప్రధాన పార్టీల ప్రచారాల తీరు, స్థానిక సమస్యలను ప్రస్తావిస్తూ సీఎన్ఎన్ మొదలు బీబీసీ, ఫ్రాన్స్24, అల్‌జజీరా, గ్లోబల్ టైమ్స్ వంటి అగ్రశ్రేణి మీడియా సంస్థలు పోటాపోటీగా విస్తృత స్థాయిలో కథనాలు ప్రచురించాయి. తుది ఫలితాల కోసం ఇప్పుడు ప్రపంచ దేశాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సార్వత్రిక సమరంలో దాదాపు 96 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారని.. ఇది అమెరికా, ఈయూ జనాభా కంటే ఎక్కువని పేర్కొంటూ సీఎన్ఎన్ ఏప్రిల్‌లోనే కథనాలు మొదలుపెట్టింది. నిరుద్యోగం, సంక్షేమం, మౌలిక సదుపాయాల వంటి సమస్యలను ప్రస్తావించింది. ఆర్థిక వృద్ధిలో దూసుకుపోతున్నప్పటికీ.. అసమానతలూ పెరిగాయని పేర్కొంది. కన్యాకుమారిలోని వివేకానంద స్మారకం వద్ద ప్రధాని మోదీ ధ్యానం చేయడాన్ని ప్రత్యేక స్టోరీగా మలిచింది. లోక్‌సభ ఎన్నికలు భారత్‌కే కాకుండా ప్రపంచానికీ కీలకమని 'బీబీసీ' తన కథనాల్లో పలు మార్లు పేర్కొంది. ప్రపంచంలోనే అతిపెద్ద వినియోగదారుగా ఉన్న భారత్‌తో కలిసి పనిచేయాలని ప్రపంచ దేశాలు కోరుకుంటున్నట్లు పేర్కొంది. అరెస్టులు, ఆరోపణలు, కృత్రిమ మేధ ప్రభావాలు, ప్రచారం తీరుపై బ్రిటిష్ మీడియా అనేక కథనాలు ఇచ్చింది. మోదీ పాపులరిటీ వెనక అమిత్ షా నిశ్శబ్ద వ్యూహాలు.. సంక్షేమ పథకాలు, భారత ఆర్థిక వ్యవస్థ మంచీచెడులు, ఓటర్లపై ఇన్‌ఫ్లుయెన్సర్ల ప్రభావం వంటి కథనాలకు ప్రాధాన్యం ఇచ్చింది.

# నేటి ఫలితాలతో ఉత్కంఠకు తెర

మొదటిపేజీ తరువాయి..

ఫలితాలు వెల్లడికానున్నాయి. ఎగ్జిట్ పోల్ అంచనాలు ప్రజానాడిని పూర్తిస్థాయిలో పసిగట్టాయా లేదా అన్నది కూడా తేలనుంది.ఎగ్జిట్ పోల్స్ ప్రకారం అన్ని సంస్థలు కేంద్రంలో భారతీయ జనతా పార్టీ సారథ్యంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయన్స్ ఎన్‌డిఏ విజయం సాధిస్తుందని తేల్చి చెప్పాయి. అబ్ కీ బార్ చార్ సౌ పార్ అన్న నినాదంతో 400 సీట్లు దాటి గెలుపొందాలని లక్ష్యంగా పెట్టుకున్న కమలదళం.. ఆ లక్ష్యాన్ని చేరుకుంటుందని ఓ రెండు సర్వే సంస్థలు అంచనా వేశాయి. 2019లో సొంతంగానే 303 సీట్లు సాధించి, కూటమిగా 352 సీట్ల సంఖ్యను చేరుకోగా.. ఈసారి సగటున కూటమి 350 సీట్లు సాధిస్తుందని ఎగ్జిట్ పోల్ ఫలితాల సారాంశం. 2019తో పోల్చితే మిత్రపక్షాల సంఖ్యను పెంచుకున్నప్పటికీ వాటిలో కొన్ని ప్రధాన పార్టీలు బలహీనంగా ఉండడం వల్ల అనుకున్న లక్ష్యం చేరుకోవడం కష్టసాధ్యంగా మారిందని అర్థమవుతోంది. ఫలితంగా 400 దాటాలన్న ఎన్డీయే కల నెరవేరేలా కనిపించడం లేదు. అయితే దక్షిణాదిలో ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు, తమిళనాడు, కర్నాటక, కేరళ నుంచి బిజెపికి ఎక్కువ సీట్లు రావచ్చని అంచనా వేస్తున్నారు. నితీష్ కుమార్, ఓంప్రకాష్ రాజ్‌భర్, ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ వంటి మిత్రపక్షాల నేతల ఈసారి ఎన్డీయేకు బలహీనమైన భాగస్వాములుగా మారారు. అన్నింటికి మించి ఎపిలో టిడిపి బలమైన నేస్తంగా అవతరిస్తోంది. తాజా అంచనలా ప్రకారం అక్కడ ఎన్‌డిఏ కూటమి అధికారంలోకి రావడమే గాకుండా బిజెపికి ఒకటి,రెండు పార్లమెంట్ సీట్లు వచ్చేలా ఉన్నాయి. అలాగే తెలంగాణలో కూడా గతంలో ఉన్న నాలుగు సీట్లు కనీసం 8కి చేరుకుంటాయని అంచనలు వేస్తున్నారు. ఎగ్జిట్ పోల్ ప్రకారం దేశంలోని 543 లోక్‌సభ స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండి కూటమికి 140 నుంచి 162 సీట్లు వస్తాయని దాదాపు అన్ని సర్వేలు అంచనా వేసాయి. ఎన్డీయేకు వచ్చే 346 సీట్లలో బీజేపీకి 311 సీట్లు, మిగిలిన మిత్రపక్షాలకు 35 సీట్లు వచ్చే అవకాశం ఉంది. ఈ లెక్కన 2019 కంటే బీజేపీ సీట్ల సంఖ్య పెరగనుంది. ఇదికూడా దక్షిణాది నుంచే అని తెలుస్తోంది. ముఖ్యంగా బీహార్, మహారాష్ట్రల్లో ఎన్డీయేకు ఎదురుదెబ్బ తగిలిందని స్పష్టమవుతోంది. ఎగ్జిట్ పోల్ అంచనాల ప్రకారం ఎన్డీయేలోకి తిరిగొచ్చిన చంద్రబాబు నాయుడు సారథ్యంలోని తెలుగుదేశం పార్టీ, జయంత్ చౌదరి సారథ్యంలోని రాష్ట్రీయ లోక్‌దళ్, అనుప్రియా పటేల్ సారథ్యంలోని అప్నాదళ్ (ఎస్) మినహా మిగిలిన బీజేపీ మిత్రపక్షాల పనితీరు ఈసారి బలహీనంగా ఉంది. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో మిత్రపక్షం ఏదైనా ప్రయోజనం కల్గిస్తుంది అంటే.. అది ఒక్క చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీయే అని సర్వే అంచనాలు చెబుతున్నాయి. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ ఖాతా తెరుచుకునేలా కనిపిస్తోంది. రాష్ట్రంలోని 25 లోక్‌సభ స్థానాల్లో తెలుగుదేశం 9, బీజేపీ 2, జనసేన 1 సీటు గెలుపొందుతాయని ఎగ్జిట్ పోల్ అంచనాలు చెబుతున్నాయి.

ఈ విధంగా చూస్తే ఎన్డీయేకు మొత్తంగా 12 సీట్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి 13 సీట్లు వస్తాయని తెలుస్తోంది. ఎగ్జిట్ పోల్స్‌లో దేశవ్యాప్తంగా ఎన్డీఏలోని ఏ భాగస్వామ్య పార్టీ అయినా బీజేపీ తర్వాత అత్యుత్తమ పనితీరు కనబరిచింది అంటే అది తెలుగుదేశం పార్టీయే. ఆ తర్వాతి స్థానంలో 7 సీట్లతో జేడీ(యూ), 4 సీట్లతో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన నిలిచాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ సొంతంగా 311 సీట్లు గెలుచుకుంటూ తన పాత రికార్డును అధిగమిస్తుంటే.. మిత్రపక్షాలు ఆశించిన రీతిలో ఫలితాన్ని ఇవ్వలేకపోయాయి. ఒకవేళ బీహార్‌లో జేడీ(యూ), ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ వంటి పార్టీలు బీజేపీ మాదిరిగా పనిచేసి ఉంటే ఫలితాలు మరోలా ఉండేవి. ఎన్డీయే ఇచ్చిన నినాదం నిజమై ఉండేది. ఏదేమైనా జూన్ 4న వెల్లడికానున్న అసలైన ఫలితాలతో ఈ మిత్రపక్షాల అసలు బలమెంత అన్నది తేలనుంది.బీహార్‌లో నితీష్ కుమార్‌కు చెందిన జనతాదళ్ (యునైటెడ్), మహారాష్ట్రలో షిండే నేతృత్వంలోని శివసేన, అజిత్‌పవార్‌కు చెందిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పనితీరు పేలవంగా ఉందని అంచనాలు చెబుతున్నాయి. తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన చిరాగ్ పాశ్వాన్ పార్టీ కూడా ఈసారి బలహీనంగా ఉందని తేలింది. అలాగే ఓం ప్రకాష్ రాజ్‌భర్ తన కొడుకును గెలిపించడంలో సఫలీకృతం కావడం లేదని అంచనాలు చెబుతున్నాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లోని మొత్తం 40 సీట్లకు గాను ఎన్డీయేకు 39 సీట్లు గెలుపొందింది. కానీ ఈసారి సీట్లు తగ్గుతున్నాయని వివిధ సర్వేలు చెబుతున్నాయి. సర్వే ప్రకారం కూటమి పొత్తుల్లో భాగంగా బీజేపీ పోటీ చేస్తున్న మొత్తం 17 స్థానాలు గెలుచుకుంటుందని, కానీ జేడీయూ పోటీ చేస్తున్న 17 సీట్లలో కేవలం 7 మాత్రమే గెలుపొందుతుందని తేలింది. అదే సమయంలో చిరాగ్ పాశ్వాన్ తన కోటాలోని 5 సీట్లలో 4 గెలుచుకుంటారని వెల్లడైంది. బీహార్‌లో ఎన్డీయే నష్టపోతుంటే మిత్రపక్షాల పనితీరు సరిగా లేకపోవడమే అందుకు కారణం. ఎగ్జిట్ పోల్స్ ప్రకారం బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ బలహీనమైన నేత అని రుజువు చేస్తున్నారు. గత ఎన్నికల్లో జేడీయూ 16 సీట్లు గెలుచుకోగా, ఈసారి కేవలం 7 సీట్లు మాత్రమే గెలుచుకుంటుందని అంటున్నారు. ఈ విధంగా జేడీయూ 9 సీట్లు, చిరాగ్ పాశ్వాన్ ఒక సీటును కోల్పోతుండగా.. కూటమిలో మరో భాగస్వామిగా ఉన్న ఉపేంద్ర కుష్వాహ్ కూడా తన సీటును గెలుచుకోలేరని తేలింది. అలా మొత్తంగా బిహార్‌లో కూటమి స్కోరులో 11 సీట్లు తగ్గుతుండగా.. బీజేపీ స్కోరులో మాత్రం తేడా రావడం లేదు. బీహార్‌లో జేడీయూ సీట్లు తగ్గడం వల్ల నితీష్ కుమార్ ప్రస్తుత ఎన్డీయేలో బలహీనమైన భాగస్వామి అని, ఆయనపై ప్రజల్లో ఆగ్రహం ఉందని ఎగ్జిట్ పోల్ ఫలితాలు సూచిస్తున్నాయి.

# సిఎం.. సిఎం..

మొదటిపేజీ తరువాయి..

అన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయానికి వచ్చిన చంద్రబాబుకు పోలీసులు గౌరవ వందనం పలికారు. 'జై చంద్రబాబు.. సీఎం చంద్రబాబు' అంటూ పెద్ద ఎత్తున టీడీపీ శ్రేణులు నినాదాలు చేశారు. సందర్శకులు, పార్టీ నేతలు, కార్యకర్తలతో టీడీపీ కేంద్ర కార్యాలయం సందడి వాతావరణంగా మారింది. ఈ సందర్భంగా పార్టీ బ్యాకాఫీస్‌లో పనిచేసిన నేతలను చంద్రబాబు అభినందించారు.

ఎన్నికల్లో తన పర్యటనలు కోఆర్డినేట్ చేసిన బృంద సభ్యులను అభినందించారు. ప్రచారంలో భాగంగా రోజుకు 3 నుంచి 5 కార్యక్రమాల్లో చంద్రబాబు పాల్గొనేలా ఈ బృందం సమన్వయం చేసింది. బాగా కష్టపడి పని చేశారంటూ బృంద సభ్యులను తన నివాసంలో చంద్రబాబు అభినందించారు. ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా టీడీపీ అధినేత చంద్రబాబు ట్విటర్‌లో తాను సైకిల్ తొక్కుతున్న ఫొటోను పంచుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. టీడీపీ గుర్తు కూడా సైకిల్ కావడంతో.. సైక్లింగ్ వ్యక్తులకు, సమాజానికి మంచిదని తెలిపారు. ఎన్నికల కౌంటింగ్‌కు మరికొన్ని గంటల సమయం మాత్రమే ఉండటంతో నేతలు అలర్ట్ అయ్యారు. ఈ నేపథ్యంలో టీడీపీ కీలక నేతలకు పలు సూచనలు, సలహాలు చంద్రబాబు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. అభ్యర్థులతో పాటు ఏజెంట్లు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశానిర్దేశర చేయనున్నట్లు తెలుస్తోంది. ఇక ఏపీలో ఎన్డీయే కూటమిదే విజయమని మెజార్టీ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో కూటమి నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే పోస్టల్ బ్యాలెట్ విషయంలో వైసీపీ చేస్తున్న రాద్ధాంతం అంతా ఇంతా కాదు.

అ విషయంలో టీడీపీ పలు జాగ్రత్తలు తీసుకుంటుంది. కౌంటింగ్ కేంద్రాల్లో తెదేపా, జనసేన, భాజపా కౌంటింగ్ ఏజెంట్లు అప్రమత్తంగా వ్యవహరించాలని తెదేపా అధినేత చంద్రబాబు సూచించారు. ఏపీ అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల కౌంటింగ్ జరగనున్న నేపథ్యంలో కూటమి కౌంటింగ్ ఏజెంట్లతో ఆయన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతి ఓటూ కీలకమేనని గుర్తుంచుకోవాలన్నారు. లెక్కింపు గురించి ఏదైనా అనుమానం వస్తే వెంటనే రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు ఇవ్వాలి. పోస్టల్ బ్యాలెట్ల విషయంలో వైకాపాకు సుప్రీంకోర్టులోనూ మొట్టికాయలు పడ్డాయి. ఓటమి తట్టుకోలేక ఆ పార్టీ నేతలు హింసకు పాల్పడే ప్రమాదం ఉంది. కూటమి ఏజెంట్లు సంయమనం కోల్పోవద్దు. అన్ని రౌండ్ల లెక్కింపు పూర్తయ్యేవరకు బయటకు రావొద్దు. కంట్రోల్ యూనిట్ నంబర్ ప్రకారం సీల్‌ని, పోలైన ఓట్లను, కౌంటింగ్‌లో వచ్చిన ఓట్లను సరిచూసుకోవాలి. ఓట్లలో తేడాలు ఉంటే వీవీప్యాట్లు లెక్కిస్తారు అని ఏజెంట్లకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

# నరాలు తెగే ఉత్కంఠ..

మొదటిపేజీ తరువాయి..

ఉమ్మడి విశాఖపట్నం జిల్లాలోని చోడవరం అసెంబ్లీ స్థానం నుంచి కేవలం ఆరుగురు అభ్యర్థులు మాత్రమే పోటీ చేస్తున్నారు. విశాఖ లోక్‌సభ స్థానం నుంచి మొత్తం 33 మంది అభ్యర్థులు బరిలో దిగితే.. రాజమండ్రి లోక్‌సభ స్థానం నుంచి కనిష్టంగా 12 మంది అభ్యర్థులు పోటికి దిగారు. అయితే తొలి ఫలితాలుగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని నరసాపురం, కోవ్వూరు అసెంబ్లీ స్థానాలు ప్రకటన వెలువడనుంది. ఈ రెండు అసెంబ్లీ స్థానాల్లో 13 రౌండ్ల కౌంటింగ్‌తో పలితం వెల్లడికానుంది. అలాగే ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని రంప చోడవరం, ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని చంద్రగిరి నియోజకవర్గాల్లో తుది ఫలితంగా వెలువడనుంది. ఈ రెండు నియోజకవర్గాల్లో 29 రౌండ్ల కౌంటింగ్‌తో తుది ఫలితంగా వెలువడనుంది. ఇక భీమిలి, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గాల్లో 26 రౌండ్ల కౌంటింగ్ జరగనుంది. దాంతో రాత్రి 9 గంటల లోపు రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల తుది ఫలితాలు వెల్లడయ్యేలా చర్యలు చేపట్టినట్లు ఈసీ వెల్లడించింది. ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఏపీ సీఈవో ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని లెక్కింపు కేంద్రాలకు స్వయంగా వెళ్లి ఏర్పాట్లు పరిశీలించాం. జూన్ 4న ఉదయం 8 గంటల నుంచి పోస్టల్ బ్యాలెట్, 8.30 నుంచి ఈవీఎం ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఈసారి పోస్టల్ బ్యాలెట్లు ఎక్కువగా వచ్చాయి. వీటికి ప్రత్యేక కౌంటర్లు ఉంటాయి. రాష్ట్రానికి 119 మంది అబ్జర్వర్లను ఈసీ నియమించింది. ప్రతి కౌంటింగ్ హాలులో కౌంటింగ్ ఏజెంట్లు ఉంటారు. ప్రతి సెంటర్‌లో మీడియా రూమ్ ఏర్పాటు చేశాం. లెక్కింపు కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తున్నాం. ఎలాంటి హింసాత్మక ఘటనలు జరగకుండా భద్రతా బలగాలను మోహరిస్తున్నాం. స్టాం÷-రగ్ రూమ్‌ల వద్ద పటిష్ఠ భద్రత ఉందని ఎంకే మీనా తెలిపారు. సార్వత్రిక ఎన్నికల ఓట్లతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో పోలైన ఓట్లను మంగళవారం లెక్కించనున్నారు. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో ఏపీ ఈసీ మరో సంచలన నిర్ణయం తీసుకుంది. కౌంటింగ్ కేంద్రంలో మరో ఏజెంట్‌కు నియమించుకొనేందుకు రాజకీయ పార్టీలకు ఈసీ అనుమతి ఇచ్చింది. రిటర్నింగ్ అధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి టేబుల్ వద్ద మరో ఏజెంట్‌ను నియమించు కోవచ్చని ఆ యాపార్టీలకు ఈసీ సూచించింది. అభ్యర్థి లేని సమయంలో మొత్తం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పరిశీలించేలా సదరు ఏజెంట్‌కు ఈసారి అవకాశం కల్పించినట్లు ఈసీ స్పష్టం చేసింది. అయితే మిగతా కౌంటింగ్ ఏజెంట్లు అందరూ రౌండ్‌కి రౌండ్‌కి మధ్య రిలాక్స్ అయ్యేలా చర్యలు సైతం చేపట్టింది. అందులోభాగంగా వారికి భోజన సౌకర్యాన్ని కూడా కల్పిస్తున్నట్లు ఈసీ పేర్కొంది. అయితే ఏపీ అసెంబ్లీలోని భీమిలి, పాణ్యం నియోజకవర్గాలకు సంబంధించి 26 రౌండ్లు గరిష్టంగా కౌంటింగ్ జరగనుంది.

అలాగే రాజమండ్రి, నరసాపురంలో కనిష్టంగా 13 రౌండ్లకే ఫలితాలు వెలువడనున్నాయి. అమలాపురం లోక్‌సభ నియోజకవర్గంలో 27 రౌండ్లలో ఓట్ల లెక్కింపు జరుగనుంది. ఈ లోక్‌సభ నియోజకవర్గ ఫలితం అర్థరాత్రికి వెలువడే అవకాశముంది. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికలు వివిధ దశల్లో జరిగాయి. ఆ క్రమంలో మే 13వ తేదీన ఏపీలోని లోక్‌సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలకు పోలింగ్ ఒకే దశలో జరిగింది. దీంతో దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల ఓట్లతోపాటు ఏపీ, ఒడిశా అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జూన్ 4వ తేదీన వెలువడనున్నాయి. అందుకోసం ఎన్నికల సంఘం పటిష్టమైన చర్యలు చేపట్టింది.

# కచ్చితంగా వైసీపీ పార్టీదే అధికారం

మొదటిపేజీ తరువాయి..

చేపడుతుందన్నారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అవుతారని చెప్పారు. తనకు ఓ ముఖ్యమైన వ్యక్తి నుంచి వచ్చిన సమాచారం మేరకు చెబుతున్నానని.. ఏపీలో వైసీపీ 123 స్థానాలు సాధిస్తుందన్నారు. అటు హిందూపురంలో ఊహించని పరిణామం చూడబోతున్నారని పరిపూర్ణానంద స్వామిజీ జోస్యం చెప్పారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు.. వైసీపీ వైపు మొగ్గు చూపారని.. ఆ పార్టీకి వచ్చిన అధిక శాతం ఓట్లు వారి నుంచేనని పేర్కొన్నారు.

## అమూల్ పాలధరలు

# పెంపు

మొదటిపేజీ తరువాయి..

మార్కెటింగ్ ఫెడరేషన్ ప్రకటించింది. పెరిగిన ధరలు దేశవ్యాప్తంగా సోమవారం ఉదయం నుంచే అమల్లోకి వచ్చాయని తెలిపింది. దేశంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తుందన్న వార్తల నేపథ్యంలో అమూల్ ధరలు పెరగడం గమనార్హం. చివరిసారి అమూల్ 2023 ఫిబ్రవరిలో ధరలను సవరించింది.

## మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో ఏసీబీ అధికారుల దాడులు..

మొదటిపేజీ తరువాయి..

ఉన్నత అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి పరిశ్రమ శాఖలోని అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట నర్సిరెడ్డి కి అనుమతి ఇవ్వాలని సూచించారు. ఈ మేరకు ఆయన పూర్తి అనుమతి పత్రాలు ఇవ్వాలంటే 50 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేయగా 45 వేల కు జీడిమెట్లలోని పారిశ్రామిక కార్యాలయం లో ఒప్పందం చేసుకున్నారు. దీంతో రమేష్ అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించాడు. దీంతో రమేష్ 45000 రూపాయలు వెంకట నర్సిరెడ్డి కి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కలెక్టరేట్ లోని ఆయన కార్యాలయంలో ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ మేరకు అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ కేసులో ఎవరు ఎవరు ఉన్నారు కార్యాలయంలో విచారణ జరిపి కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు తెలిపారు.

## బాత్రూం విషయంలో గొడవ పడి గొంతు కోసిన తోటి కిరాయి దారుడు

షణ్ముఖ వెలుగు కోరుట్ల డివిజన్ ప్రతినిధి జూన్ 03

జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణం లోని హాజీ పురా ప్రాంతానికి చెందిన కిరాయి ఇంట్లో రెండు కుటుంబాలకు ఒక్కటే కామన్ బాత్రూం ఉన్నది. ఇట్టి బాత్రూం విషయంలో సోమవారం రోజు రెండు కుటుంబాల మధ్య చిన్న గొడవ మాట మాట పెరిగి పెద్దదై షేక్ హాజర్ 40



అనే వ్యక్తి తోటి కిరాయి దారుడైన సయ్యద్ మైనొద్దిన్ 60 అనే వ్యక్తిని కత్తితో గొంతు కోసాడు, తన తాత పై దాడిని అడ్డుకోవడానికి వెళ్లిన సనా 15 పై కూడా దాడి చేసాడు. అరుపులు విన్న పక్కింట్లో నివాసముంటున్న బొమ్మెన గోదావరి మానవత్వంతో గొడవను ఆపడానికి ప్రయతించిగా షేఖ్ హాజర్ ఆమెపై కూడా కత్తితో దాడి చేసాడు. దాడిలో ముగ్గరికి తీవ్ర గాయాలు కావడంతో కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా వైద్యులు మెరుగైన చికిత్స కోసం జిల్లా ఆసుపత్రికి తరలించారు. బాధితుల కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అప్రమంత్తంగా ఉండండి..

మొదటిపేజీ తరువాయి..

ందని స్థానిక సర్వేలు ఎగ్జిట్ పోల్స్ ను వెలువరించాయి. అదే క్రమంలో కొన్ని జాతీయ పార్టీలు కూటమి అధికారం సాధిస్తుందని స్పష్టం చేసింది. ఈ రెండు సర్వేల నేపథ్యంలో ఎగ్జిట్ పోల్స్ పై గందరగోళ పరిస్థితి నెలకొంది. అందుకే ప్రతి ఓటు కీలకమని భావిస్తున్నారు ఇరుపార్టీల నేతలు. ఈ తరుణంలోనే కౌంటింగ్ ఏజెంట్లను అప్రమత్తం చేస్తున్నారు. అయితే పార్టీ గెలుపుపై కీలక నేతలు సహా అధినేత సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ధీమాగా ఉన్నారు. తను చేసిన సంక్షేమం పార్టీని మరోసారి అధికారంలోకి తీసుకొచ్చేలా చేస్తుందని భావిస్తున్నారు. పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణా రెడ్డి కూడా వైసీపీ గెలవబోతోందని, సంబరాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# టెన్షన్...టెన్షన్...!




**గెలుపు పై అభ్యర్థులు, బెట్టింగ్ రాయళ్ళలో మరింత టెన్షన్**
**గ్రామ మెజార్టీ నుండి రాష్ట్రంలో అధికారం పై బెట్టింగ్‌లు**
**రూ.కోట్లలో బెట్టింగ్‌లు**
**బలయ్యేదెవరో....?**

**(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, జూన్ 3)**

ఎగ్జిట్ పోల్స్ కూడా రకరకాలుగా ఉండడంతో గెలుపు టెన్షన్ అభ్యర్థులకు పట్టుకుంది.. గ్రామ, మండల స్థాయి నాయకులు పోలైన ఓట్లను బట్టి మెజార్టీలు చెబుతున్నా పోటీ చేసిన అభ్యర్థుల్లో మాత్రం ఆందోళన నెలకొంది. అభ్యర్థులకు ఖర్చు మరింత పెరిగింది. గ్రామ స్థాయి నాయకులతో పాటు ప్రతి ఓటరుకు డబ్బు చేర్చామనే ధీమాతో అభ్యర్థులున్నారు. కానీ కొందరు నాయకులు సక్రమంగా పని చేయలేదని, వారు చెప్పిన మెజార్టీ ఆ పంచాయతీలో మనకు రాదంటూ మరికొందరు చెబుతున్న పరిస్థితులున్నాయి. దీంతో అభ్యర్థులు దేవుని పై భారం వేస్తూ టెన్షన్‌తో ఉన్నారు. అభ్యర్థులు దేవుడా గెలిపించు అంటూ అన్ని దేవాలయాల్లో పూజలు చేస్తున్నారు. ఆదివారం ప్రకాశం జిల్లాలోని టీడీపీ అభ్యర్థులందరూ మార్కాపురం నియోజకవర్గంలోని తర్లుపాడు గ్రామంలోని ఓ దర్గాలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కౌంటింగ్ కు బయలుదేరే ముందు కూడా అభ్యర్థులు, వారి కార్యకర్తలు ఆలయాల్లో పూజలు చేసి బయలుదేరారు. మంగళవారం ఉదయం 6 గంటల లోపు కౌంటింగ్ ఏజెంట్లు, అభ్యర్థులు రావాలని రిటర్నింగ్ అధికారులు సూచించడంతో అన్ని నియోజకవర్గాల నుండి అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు ఒంగోలుకు వెళ్ళారు. ఏ గ్రామ స్థాయి నాయకుడు అభ్యర్థుల వద్దకు వెళ్ళినా వారి పంచాయతీలో మెజార్టీ పై సోమవారం వరకు ఆరా తీస్తూనే ఉన్నారు. నాయకులు చెప్పే లెక్కలు రకరకాలుగా ఉండడంతో అభ్యర్థుల్లో మరింత టెన్షన్ మొదలయ్యింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పది అసెంబ్లీ స్థానాలు టీడీపీ గెలుస్తుందని ఒకటి, రెండు స్థానాలు మాత్రం అనుమానమని టీడీపీ నాయకులు గట్టి నమ్మకంతో ఉన్నారు. వైసీపీ నాయకులు మాత్రం పశ్చిమ ప్రకాశంలోని అన్ని నియోజకవర్గాలతో పాటు చీరాలలో కూడా వైసీపీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలోని దర్శిలో రాష్ట్రంలోనే అత్యధిక శాతం పోలింగ్ నమోదయ్యింది. ప్రకాశం జిల్లాలో పోలింగ్ శాతం ఎక్కువగా ఉండడంతో సైలెంట్ ఓటింగ్ అంతా మాకేనని, మహిళలు 80 శాతం పైగా వైసీపీకి ఓటు వేశారని ఆ పార్టీ నాయకులు నమ్మకంతో ఉన్నారు. ఓటింగ్ శాతం పెరిగిందంటే అది ప్రభుత్వం పై వ్యతిరేకత అని, యువత ఓటింగ్ అధిక శాతం నమోదయ్యిందని, వారంతా కూటమి కే ఓట్లు వేశారని గెలుపు కూటమిదేనంటూ ఆ పార్టీ నాయకులు పూర్తి ధీమాతో ఉన్నారు. కానీ ఇరు పార్టీల అభ్యర్థుల్లో టెన్షన్ మాత్రం కౌంటింగ్ పూర్తయ్యే వరకు కొనసాగనుంది. (తరువాయి 4లో...)

# కొండెక్కిన కోడి..!

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 3)**

బ్రాయిలర్ కోడి కొండెక్కింది. చికెన్ ధరలు చుక్కల్లోకి చేరాయి. వేసవి ప్రారంభం నుంచి సాధారణంగా ధర తగ్గుముఖం పడుతుంది. కానీ ఈ ఏడాది ధర పెరుగుతోంది. నెల కిందట తగ్గినా ఇటీవల అమాంతం పెరిగింది. గత నెల కిలో రూ.180 ఉండగా, ప్రస్తుతం రూ.260కు చేరింది. స్కిన్ లెస్ రూ.300 వరకు విక్రయిస్తున్నారు. ఒక వైపు దాణా ధరలు పెరగడం, మరో వైపు మండుతున్న ఎండలతో బ్రాయిలర్ కోళ్ల ఉత్పత్తి తగ్గుతోంది. గత ఏడాది వేసవిలో ఎండలకి ఎక్కువ కోళ్లు మృత్యువాత పడ్డాయి. దీంతో కోళ్ల రైతులు ఆర్థికంగా నష్టపోయారు. ప్రస్తుత ధర గత రెండేళ్లలో ఎప్పుడూ లేదు. పది రోజుల కిందట కోళ్ళ ఫారాల వద్ద లైవ్ కోడి కిలో రూ.130 ఉంటే ప్రస్తుతం రూ.230 వరకు పలుకుతోంది. గతంలో కోడి పిల్ల రేటు హేచరీస్‌లో రూ.20 వరకు ఉంటే ప్రస్తుతం రూ.34కు చేరింది. దీనికి తోడు సోయాచెక్క, మొక్కజొన్న దాణా ధరలూ పెరిగాయి. క్వింటాలు సోయా చెక్క దాణా ధర ఏడాది క్రితం రూ.4 వేల నుంచి 5 వేలు

4



**కిలో రూ.300కు చేరిన మాంసం ధార**

ఉండగా.. ప్రస్తుతం 8,200 రూపాయలు ఉంది. ఈ కారణాలతో మాంసం ధర మరింత పెరిగింది. పెరిగిన దాణా ధరలతో గుడ్ల ఉత్పత్తి వ్యయం రూ.5 పడితే, గుడ్డు రూ.4.75 మాత్రమే

# అష్టదిగ్బంధనం

**నగరంలో గట్టి బందోబస్తు**
**అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసుల ఏర్పాట్లు**
**బయట వ్యక్తులు నగరంలోకి రానీయకుండా, నగరంలో ఉన్న వ్యక్తులను బయట ప్రాంతాలకు వెళ్లనీయకుండా**
**పోలీస్ యంత్రాంగం చర్యలు**



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 3)**

నాలుగో తేదీ జరగనున్న కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు, బయట వ్యక్తులు నగరంలోకి రానీయకుండా, నగరంలో ఉన్న వ్యక్తులను బయట ప్రాంతాలకు వెళ్లనీయకుండా జిల్లా పోలీస్ యంత్రాంగం నగరం చుట్టుపక్కల అష్టదిగ్బంధనం చేశారు. కిమ్స్ ఆస్పత్రి పాయింట్, మంగమూరు డొంక పాయింట్, మంగమ్మ కాలేజీ, కొప్పోలు ఫ్లైఓవర్, అదేవిధంగా పాత జిల్లా పరిషత్ ఆఫీసు ప్రాంతంలోని దక్షిణ బైపాస్ సర్కిల్ ప్రాంతంలో భారీకేడ్‌లను ఏర్పాటు చేశారు. అక్కడ 144 సెక్షన్ ఆమలో ఉందని మైక్ ప్రచారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ గరుడ సునీల్ ఒంగోలు సబ్ డివిజనల్ ప్రత్యేక అధికారి రవివర్మ, ఒంగోలు డీఎస్పీ కిషోర్ బాబులు ప్రత్యేకంగా పర్యవేక్షించి లోపాలను తీసుకోవాల్సిన చర్య గురించి పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రెండో పట్టణ సీఐ జగదీష్ మాట్లాడుతూ నగరంలో కౌంటింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు తీసుకున్నామన్నారు. జిల్లా మెజిస్ట్రేట్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరంలో 144 సెక్షన్ , (తరువాయి 4లో...)

# నేడే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు

**ఏర్పాట్లు పూర్తిచేసిన జిల్లా యంత్రాంగం**
**నేటి ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రారంభం**
**ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు**
**రౌండ్ల వారీగా ఫలితాలు వెల్లడి**
**కౌంటింగ్ కేంద్రానికి చేరిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులు**
**జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరినారాయణన్**



**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 3)**

జిల్లాలో సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపునకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం హరి నారాయణన్ తెలిపారు. సోమవారం సాయంత్రం కనుపర్తిపాడు లోని ప్రియదర్శిని కళాశాలలో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ ఏర్పాట్లను జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపును కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కాలేజీలో మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రారంభిస్తామన్నారు. జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఒక్కొక్క అసెంబ్లీ నియోజకవర్గానికి ఈవీఎం ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. జిల్లావ్యాప్తంగా 8 అసెంబ్లీ నియోజవర్గాలకు కలిపి 7,63,894 పురుషుల ఓట్లు, 7,84,219 మహిళల ఓట్లు, ఇతరుల ఓట్లు 70 మొత్తం 15,48,183 ఓట్లు పోలయ్యాయయని కలెక్టరు వెల్లడిరచారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు ఫలితాలు 20 రౌండ్లలో, కావలి ఫలితాలు 23 రౌండ్లు, ఆత్మకూరు ఫలితాలు 20 రౌండ్లు, కోవూరు ఫలితాలు (తరువాయి 4లో...)

# ఆ ఎస్ఐ మా మనిషే..!

**నెలనెలా లక్షల్లో లంచాలు ఇస్తాం**
**మాఫియాను జరుగుమల్లి ఎస్ఐ ఏమి చేయలేరు**
**మాఫియాను టచ్ చేసే ధైర్యం పోలీసులకే లేదు**
**ఇంకా మీకు ఎక్కడిది..?**
**పాలేరు పరివాహ ప్రాంతంలో భారీగా ఇసుక డంప్**
**ఇసుక అక్రమ రవాణా ముఠా వాహనాన్ని వెంబడించిన రెవెన్యూ అధికారులు**
**అధికారుల వాహనాల తాళాలు లాక్కుని బెదిరింపు**
**మాఫియా జోలికొస్తే అంతు చూస్తాం**
**రెవెన్యూ అధికారులకు మాఫియా హెచ్చరికలు**
**మమ్మల్ని ఎవరూ ఏం చేయలేరు.. మేమింతే వెంట పడతారా? మీకు దిక్కున్న చోట చెప్పుకోండి?**
**బరి తెగిస్తున్న ఇసుక దందా**
**జరుగుమల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన రెవెన్యూ అధికారులు**

**(షణ్ముఖ వెలుగు, జరుగుమల్లి, జూన్ 3)**

ఉన్నత న్యాయస్థానాలు, గ్రీన్ ట్రిబ్యునల్ వంటి వ్యవస్థలు క్షేత్రస్థాయిలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా, తవ్వకాలను నియంత్రించాలని ఆదేశించినా ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గం పరిధిలో మొద్దు నిద్రలో జోగుతున్నారని చెప్పడానికి పాలేరు పరీవాహక ప్రాంతం నిదర్శనంగా చెప్పవచ్చు. కొండపి నియోజకవర్గం పరిధిలో పాలేరు నదీ పరీవాహక ప్రాంతాల్లో ఇసుక రీచ్‌లు గతంలో ప్రభుత్వం ప్రకటించిన విధంగా జరిగేవి. తాజాగా ప్రభుత్వం ఇసుక విధానంలో తెచ్చిన నిబంధనల మేరకు ప్రకాశం జిల్లాలో ప్రత్యేకించి కొండపి నియోజకవర్గం పరిధిలో ప్రవహించే పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇసుక మాఫియా, ముఠాలు రెచ్చిపోతున్నారు. న్యాయ స్థానాలు, న్యాయ వ్యవస్థలు ప్రభుత్వ యంత్రాంగానికి తగిన ఆదేశాలు నిర్దేశకాలను ఇచ్చినా అవేవీ మాకు లెక్కలేదు అన్నట్లు వ్యవహరించడం ఇసుక మాఫియా అక్రమ రవాణా ముఠాలను అదుపు చేయలేక పోతున్నాయి. జిల్లా యంత్రాంగం, రెవెన్యూ, విజిలెన్స్, స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో, మైనింగ్ శాఖ, శాంతి భద్రతలను పర్యవేక్షించే పోలీస్ శాఖ, నిఘా వర్గాలు ఎన్ని పని చేస్తున్నా న్యాయస్థానాల సూచనలు ఆదేశాలు (తరువాయి 4లో...)



# టెన్షన్....టెన్షన్...!

**బెట్టింగ్ రాయళ్ళలో మరింత టెన్షన్**

ఈ ఎన్నికల్లో అధికార వైసీపీ, కూటమి అభ్యర్థులు గెలుపు కోసం తీవ్రంగా శ్రమించారు. అయితే గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు, కార్యకర్త నుండి రాష్ట్ర నాయకుల వరకు బెట్టింగ్‌లకు దిగారు. గ్రామంలో ఏ బూత్‌లో ఎవరికి మెజార్టీ అనే దాని పై కూడా బెట్టింగ్ లు జరిగాయి. కూటమి అధికారంలోకి వస్తుందని ఒకటికి ఒకటిన్నర గ్రామాల్లో బెట్టింగ్ జరిగింది. ఏ మండలంలో ఏ పార్టీకి మెజార్టీ, ఎంత మెజార్టీ వస్తుందనే దాని పై కూడా బెట్టింగ్ రాయళ్ళు పందాలకు దిగారు. పశ్చిమ ప్రకాశంలో ఓ రైతు తనకు ఈ ఏడాది వచ్చిన రూ.12 లక్షలను బెట్టింగ్ పెట్టాడంటే బెట్టింగ్‌ల పరిస్థితి ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. మెజార్టీలు, గెలుపు, రాష్ట్రంలో అధికారంలోకి ఏ పార్టీ వస్తుందనే దాని పై ప్రకాశం జిల్లాలోనే వెయ్యి కోట్లకు పైగా బెట్టింగ్ జరిగిందనే ప్రచారం సాగుతోంది...బెట్టింగ్ రాయళ్ళు గ్రామాలకు వెళ్ళి తటస్థ ఓటర్ల నుండి సమాచారం సేకరించి మరీ బెట్టింగ్‌లకు దిగారు. కనిగిరిలో ఒకటికి ఐదు రెట్లు బెట్టింగ్ జరిగిందనే ప్రచారం ఉంది. టీడీపీ నాయకులు వైసీపీ నాయకులతో ఒకటికి ఐదు అంటూ జోరుగా పందాలకు దిగారు. ఏ పార్టీ అధికారంలోకి వస్తుందనే దాని పై ఒకటి ఒకటిన్నర, రెండు దాకా బెట్టింగ్‌లు సాగాయని సమాచారం. బెట్టింగ్ రాయళ్ళు ఎవరు మునుగుతారో ఎవరు తేలుతారో తెలియదు కాని బ్రోకర్లు మాత్రం 5 శాతం కమిషన్ వస్తుంది కదా అన్న ఆనందంతో కౌంటింగ్ ప్రక్రియ ఎప్పుడు ముగుస్తుందోనని ఆలోచిస్తున్నారు.

# ఆ ఎస్ఐ మా మనిషే..!



కొండపి నియోజకవర్గంలో పాలేరు పరీవాహక ప్రాంతంలో ఇసుక మాఫియా ముఠాలను నియంత్రించలేక పోతుంది. అధికార యంత్రాంగం ఉదాసీనత, అవసరాలు, ప్రలోభాలు అధికారి యంత్రాంగం కళ్ళు కప్పుతుందా అనిపిస్తోంది. అధికారుల అండదండలు, రాజకీయ



నీడ ఉండడంతో అధికార యంత్రాంగం పై ఇసుక మాఫియా ముఠాలు ఏమీ చేయలేక పోవడంతో మాఫియా, ముఠాలకు ప్రభుత్వ యంత్రాంగం అంటే ఇంత చిన్న చూపు అని విమర్శలు వినిపిస్తున్నాయి. జరుగుమల్లి మండలం కామేపల్లి ప్రాంతంలో ఇసుక మాఫియా ముఠా అక్రమంగా భారీగా ఇసుక డంపు ఏర్పాటు చేసి లక్షల టన్నుల ఇసుకతో సొమ్ము చేసుకుంటున్నారు. ఈ సమాచారం అందుకున్న జరుగుమల్లి మండలానికి చెందిన గ్రామ స్థాయి రెవెన్యూ అధికారులు ఒక బృందంగా వాహనంతో ఇసుక మాఫియా అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని వెంబడించారు. యథేచ్ఛగా ఇసుకను తరలిస్తున్న, లోడు చేస్తున్న వాహనాలను గుర్తించి వాటి వెంట పడి వెంబడించినా ఫలితం లేక పోగా, ఇసుక మాఫియా ముఠా బరి తెగించి రెవెన్యూ అధికారుల వాహనం తాళాలు లాక్కుని బెదిరించడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇక తమ వాహనం తాళాలు లాక్కున్న ఇసుక మాఫియా ముఠాపై రెవెన్యూ అధికారులు జరుగుమల్లి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు కూడా చేశారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్‌లు లేక పోయినా, రీచ్ లకు అనుమతి లేక పోయినా, ఏవిధంగా భారీగా ఇసుక నిల్వ, డంప్ ఎలా ఏర్పాటు చేసి ఇసుక వ్యాపారం చేస్తూ లక్షల్లో దోచుకుంటున్న మాఫియాని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగం ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతి శయోక్తి లేదు.

# కొండెక్కిన కోడి..!



**పడిపోతున్న ఉత్పత్తి..**

చికెన్ డిమాండ్‌కు తగ్గట్టుగా కోళ్ల ఉత్పత్తి లేదు. దీంతో గుడ్డు ధర నిలకడగా ఉన్నా చికెన్ ధరలు మాత్రం పెరుగుతున్నాయి. వేసవి కావడంతో ఉష్ణోగ్రతలు అధికమైతే ఫారాల్లో కోళ్లు ఉక్కబోతకు గుర్రై మృత్యువాత పడే ప్రమాదం ఉందని ఫౌల్ట్రీ రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధిక ఉష్ణోగ్రతలకు ఒక్కో కోడి 1.5 కిలోలకు మించి బరువు పెరగడం లేదని, దీంతో ఉత్పత్తి కూడా భారీగా పడిపోయిందని చెబుతున్నారు.

**నాటుకోడి మాంసం ధార కిలో రూ.600**

నాటుకోడి మాంసం ధార కిలో రూ.500 నుంచి 600కి చేరింది. నాటుకోళ్ల లభ్యత లేకపోవడంతో ధర పెరుగుతోంది. మధ్యప్రదేశ్ అడవుల్లో పెరిగే కడక్‌నాథ్ కోళ్లను కొందరు వ్యాపారులు తెచ్చి ఇక్కడి ఫారాల్లో పెంచి కిలో మాంసం రూ.500 నుంచి రూ. 600ల చొప్పున విక్రయిస్తున్నారు.

ఈ మాంసంలో పోషకాలుంటాయనే ప్రచారంతో వినియోగదారులు ఆసక్తి కనబరుస్తుండటంతో దీని ధర కూడా పెరుగుతోంది. వేసవిలో పెరుగుతున్న ఉష్ణోగ్రతలకు ఫౌల్ట్రీల్లో కోళ్ళ విపరీతంగా చనిపోతున్నాయి. దీంతో చికెన్ ధరలు అమాంతంగా పెరిగిపోతున్నాయి. హైదరాబాద్ నుంచి కోళ్లను తెచ్చుకోవాల్సి వస్తోంది. బాడుగలు పెరిగిపోయాయి. దీంతో తమకు కూడా ఆదాయాలు బాగా తగ్గాయని చికెన్ దుకాణాల యజమానులు తెలిపారు.

**పెరిగిన ధరలతో చికెన్ కొనలేం**
**నాగేశ్వరరావు, గిద్దలూరు**

చికెన్ ధర అమాంతంగా పెరిగింది. ఈ ధరలతో చికెన్ తినడం కష్టమే. వారానికి మూడుసార్లు చికెన్ తెచ్చుకునేటోళ్లం. ప్రస్తుతం ఒకసారి తెచ్చుకోవాలన్నా భయమేస్తోంది. ధరలు ఇదే విధాంగా పెరిగితే చికెన్ తినడం మానుకోవడం ఖాయం. లేకుంటే మాబోటోళ్లకు కష్టమే.

**ఇంత ధర ఎప్పుడూ చూడలేదు**
**సైమన్, మార్కాపురం**

సహజంగా ప్రతియేటా వేసవి సమయంలో చికెన్ ధరలు తగ్గుతుంటాయి. అలాంటిది ఈ ఏడాది ధరలు మండుతున్నాయి. ఇంత ధరలు తానెప్పుడూ చూడలేదు. ఇదే విధంగా ధరలు పెరుగుతూ పోతే చికెన్‌ను మరచిపోవడమే మంచిదనిపిస్తోంది. ఇంత ధరలు పెట్టి మాలాంటి పెద్ద కుటుంబాల వాళ్లం చికెన్ తెచ్చుకోవడం చాలా కష్టం.

# నేడే సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు





24 రౌండ్లు, నెల్లూరు సిటీ ఫలితాలు 18 రౌండ్లు, నెల్లూరు రూరల్ ఫలితాలు 21 రౌండ్లు, ఉదయగిరి ఫలితాలు 24 రౌండ్లు, సర్వేపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఫలితాలు 21 రౌండ్లలో వెల్లడికానున్నట్లు చెప్పారు. నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 14 టేబుళ్లు ఏర్పాటు చేయగా, 4 రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నట్లు చెప్పారు. కందుకూరు అసెంబ్లీ నియోజకవర్గ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపునకు 2 టేబుళ్లు ఏర్పాటు చేయగా 3 రౌండ్లలో ఫలితాలు వెల్లడికానున్నట్లు చెప్పారు. అలాగే కావలికి 2 రెండు టేబుళు 4 రౌండ్లు, ఆత్మకూరుకు రెండు టేబుళ్లు 4 రౌండ్లు, కోవూరుకు రెండు టేబుళ్లు 4 రౌండ్లు, నెల్లూరుసిటీకి 2 టేబుళ్లు 4 రౌండ్లు, నెల్లూరు రూరల్‌కు 6 టేబుళ్లు 2 రౌండ్లు, ఉదయగిరికి 2 టేబుళ్లు 4 రౌండ్లు, సర్వేపల్లికి 2 టేబుళ్లు 2 రౌండ్లలో పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు వెల్లడికానున్నట్లు కలెక్టరు చెప్పారు. కౌంటింగ్ అబ్జర్వర్లు కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు ఓట్ల లెక్కింపు ఫలితాలు వెల్లండించేందుకు ప్రియదర్శిని కౌంటింగ్ కేంద్రంలో మీడియా సెంటర్‌ను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. పాత్రికేయులకు ఎన్నికల సంఘం జారీ చేసిన మీడియా పాసులు అందించామని, ప్రతిఒక్కరూ తమ పాస్‌ను తప్పకుండా తీసుకురావాలని, పాస్ ఉన్న వారినే కౌంటింగ్ కేంద్రంలోనికి అనుమతిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. పాత్రికేయులందరూ తమ సెల్‌ఫోన్లలను మీడియా కేంద్రంలోనే ఉంచుకోవాలని, కౌంటింగ్ హాలు, స్ట్రాంగ్ రూంల వద్దకు సెల్‌ఫోన్లు పూర్తి నిషేధమన్నారు. కౌటింగ్ విధుల్లో పాల్గొనే ప్రతి ఒక్కరికి ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, టీ, స్నాక్స్ వంటి భోజన ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. జిల్లా ఎస్పీ ఆరిఫ్ హఫీజ్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా జిల్లావ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉందని ఎస్పీ పేర్కొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సజావుగా కౌంటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు కౌంటింగ్ కేంద్రం మూడంచెల పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఎటువంటి విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని, ఇందుకు రాజకీయపార్టీలు సహకరించాలని కోరారు. పోలింగ్ రోజున ఎటువంటి బందోబస్తు చర్యలు చేపట్టామో అదేతరహాలో కౌంటింగ్ రోజున స్టేట్, ఆర్మ్‌డ్, సిఆర్‌పిఎఫ్ బలగాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. జిల్లా పరిషత్ హైస్కూలు వరకు మాత్రమే పార్కింగ్‌కు అనుమతి వున్నట్లు చెప్పారు. అబ్జర్వర్లు, అభ్యర్థులు, ఎలక్షన్ ఏజెంట్ల వాహనాలకు మాత్రం కౌంటింగ్ గేటు ముందు 100మీటర్ల వరకు మాత్రం వాహనాలకు అనుమతి వుందని చెప్పారు. భారత ఎన్నికల సంఘం నిబంధనలను పక్కాగా అమలు చేస్తూ శాంతిభద్రతలకు ఇబ్బందులు లేకుండా సజావుగా కౌంటింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు.

**కౌంటింగ్ కేంద్రానికి చేరిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులు**

జిల్లాలోని 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లకు సంబంధించిన బాక్సులను నెల్లూరు కనుపర్తిపాడులోని ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూములకు చేర్చారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షంలో భారీ బందోబస్తు నడుమ ఈ బాక్స్ లను ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూములకు చేర్చి భద్రపరిచారు. అదేవిధంగా నెల్లూరు పార్లమెంటుకు సంబంధించి కలెక్టరేట్లో భద్రపరిచిన పోస్టల్ బ్యాలెట్ బాక్సులను కూడా డిఆర్‌ఓ లవన్న సమక్షంలో ప్రియదర్శిని కళాశాలలోని స్ట్రాంగ్ రూమునకు చేర్చి భద్రపరిచారు. బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు ఈ పోస్టల్ బ్యాలెట్ లో ఓట్ల లెక్కింపుతో కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం కానుంది.

# అష్టదిగ్భంధనం









ఈ నెల మూడో తేదీ సాయంత్రం 6 నుంచి 5వ తేదీ సాయంత్రం 6 గంటలకు అమల్లో ఉంటుందన్నారు. ఒంగోలు సబ్ డివిజన్ అధికారి ఆదేశాల మేరకు 30 యాక్ట్ అమల్లో ఉందని తెలిపారు. లాడ్జిల్లోకి బయట వ్యక్తులు ఎవరిని రానివద్దని ఈ పాటికి నోటీసులు జారీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఇవన్నీ పర్యవేక్షణ కోసం జిల్లా ఎస్పీ తమ సిబ్బందితో నగరంలో మొత్తం పర్యటిస్తూ దక్షిణ బైపాస్ రోడ్డు కూడా పర్యటించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజలందరూ కూడా ఎవరు ఇళ్లల్లో నుంచి బయటికి రావద్దని కౌంటింగ్‌లో ఇళ్లల్లో ఉండి కౌంటింగ్‌ను టీవీల ద్వారా వీక్షించవచ్చని తెలిపారు.

# పిట్టి సత్యనారాయణను పరామర్శించిన డాక్టర్ పొంగూరు నారాయణ

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 3)

నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 44వ డివిజన్ తెలుగుదేశంపార్టీ మాజీ కార్పొరేటర్ పిట్టి సత్యనారాయణరావు తల్లి పిట్టి చిన్నమ్మ ఆదివారం మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, 44వ డివిజన్‌లోని పిట్టి సత్యనారాయణరావు నివాసానికి చేరుకున్నారు. చిన్నమ్మ మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం పిట్టి సత్యనారాయణరావును, వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని డాక్టర్ పొంగూరు నారాయణ వారికి భరోసా ఇచ్చారు.



# ఈసీఐ మార్గదర్శకాల మేరకే కౌంటింగ్ విధులు నిర్వహించాలి

## ఆలస్యం కాకుండా రౌండ్లవారీగా ఫలితాలను ప్రకటించాలి

## ఓట్ల లెక్కింపునకు ముందు కౌంటింగ్ ఏజెంట్లకు అవగాహన కల్పించండి

## కౌంటింగ్ అబ్జర్వర్ నితిన్ సింగ్ బదారియా

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 3)

2024 సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియలో కౌంటింగ్ సిబ్బంది భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకే విధులు నిర్వహించాలని కోవూరు, ఉదయగిరి, నెల్లూరు సిటీ నియోజకవర్గాల ఓట్లలెక్కింపు పరిశీలకులు నితిన్ సింగ్ బదారియా పేర్కొన్నారు. సోమవారం ఉదయం నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కోవూరు, నెల్లూరుసిటీ, ఉదయగిరి రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ అబ్జర్వర్ నితిన్ సింగ్ బదారియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎటువంటి కారణాలు లేకుండా ఓట్ల లెక్కింపు ఆలస్యం కాకూడదని, ఎన్నికల సంఘం సూచించిన నిబంధనలను తప్పకుండా పాటిస్తూ ఓట్ల లెక్కింపు విధులు నిర్వహించాలని సూచించారు. మైక్రో అబ్జర్వర్లు, కౌంటింగ్ సూపర్‌వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు రౌండ్లవారీగా ఫలితాలు ప్రకటించేటప్పుడు చాలా అప్రమత్తంగా వుండాలన్నారు. ఒక ఫార్మట్‌లో రౌండ్లవారీగా ఫలితాలు నమోదు చేసి ప్రతి రౌండ్‌కు అబ్జర్వర్ ఆమోదం పొందిన తర్వాతనే ఎన్నికల సంఘానికి ఫలితాలు పంపాలని ఆర్వోలకు



సూచించారు. కౌంటింగ్ ప్రారంభానికి ముందు కౌంటింగ్ ఏజెంట్లకు ఓట్ల లెక్కింపు పద్ధతిపై క్లుప్తంగా అవగాహన కల్పించాలని ఆర్వోలకు సూచించారు. కౌంటింగ్ సమయంలో కౌంటింగ్ ఏజెంట్ల సందేహాలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఎం హరి నారాయణన్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో 13ఎ, బ్యాలెట్ పేపర్ల స్క్రూటీనిలో ఈసీఐ నిబంధనలు పాటిస్తూ లెక్కింపు చేపట్టాలన్నారు. ఈవీఎంల లెక్కింపు సమయంలో కౌంటింగ్ ఏజెంట్ల సందేహాలకు లిఖితపూర్వకంగా సమాధానం ఇవ్వాలన్నారు. కౌంటింగ్ సిబ్బంది అందరూ జాగ్రత్తగా కౌంటింగ్ విధులు నిర్వహించి కౌంటింగ్ ప్రక్రియ సజావుగా పూర్తయ్యేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నెల్లూరు సిటీ, కోవూరు, ఉదయగిరి రిటర్నింగ్ అధికారులు వికాస్ మర్మత్, సేదు మాధవన్, ప్రేమ్‌కుమార్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## ఎటువంటి పరిస్థితులకైనా వెనుకాడం
## మీడియా సమావేశంలో దర్శి డిఎస్పీ అశోక్‌వర్ధన్‌రెడ్డి







**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జూన్ 3)**

మంగళవారం జిల్లా లో జరిగే సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్నికల నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని దర్శి డిఎస్పీ టి అశోక్‌వర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం సాయంత్రం ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎన్నికల ప్రత్యేక పర్యవేక్షణ అధికారి ఎస్పీ హిమావతి సూచనలతో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మంగళవారం జరగబోవు కౌంటింగ్ సందర్భంగా పొదిలి పట్టణం, గ్రామాలలో 144 సెక్షన్, 30 పోలీసు యాక్ట్, ఎలక్షన్ కోడ్ కూడా అమల్లో ఉన్నందున నలుగురు కంటే ఎక్కువ మంది వ్యక్తులు గుమ్మడి ఉండరాదన్నారు. ఎవరు కూడా విజయోత్సవ ర్యాలీలు కానీ, టపాసులు కాల్చడం కానీ, రంగులు చల్లడం గానీ చేయరాదన్నారు. అదే విధంగా పొదిలి పట్టణం, సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాల నిఘాలో ఉంచడం జరిగిందన్నారు. అదే విధంగా సమస్యాత్మక గ్రామాలలో పికెట్లను, మండలం మొత్తం ఎప్పటికప్పుడు తిరగడానికి రూట్ మొబైల్స్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా సోషల్ మీడియా ప్లాట్ఫామ్స్ నందు రెచ్చగొట్టే వీడియోలను కానీ, ప్రకటన కానీ, ఇమేజ్‌లను కానీ ఎట్టి పరిస్థితుల్లో పోస్ట్ చేయరాదన్నారు. వాటి పై కూడా పోలీస్ వారి నిఘా ఏర్పాటు చేయబడిందన్నారు. అటువంటి చర్యలకు ఎవరైనా పాల్పడినట్లయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సందర్భంగా వెలువడే ఫలితాలను బట్టి రాజకీయ పార్టీలు, ప్రజలు సమన్వయం పాటిస్తూ గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ పట్టణం, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా మీ కార్యకర్తలను అదుపులో పెట్టుకోవాలని, రాగద్వేషాలకు అతీతంగా గ్రామాల్లోని అందరూ ప్రశాంతంగా ఉండాలని రాజకీయనాయకులకు సూచించారు. అనంతరం పట్టణంలో పోలీసు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ మల్లిఖార్జున, సిఐ జి శ్రీనివాసరావు, పొదిలి ఎస్ఐ జి కోటయ్య, పోలీసు సిబ్బంది, సిఆర్‌పిఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

# ఘనంగా గ్రామీణ వైద్యుల సంఘం గౌరవాధ్యక్షుడు షేక్ వలీసాహెబ్ పుట్టినరోజు వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 3)**

యర్రగొండపాలెం నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంఘం గౌరవాధ్యక్షుడు షేక్ వలీసాహెబ్ పుట్టినరోజు వేడుకలు యర్రగొండపాలెం పట్టణంలోని షాహినా ప్రజా వైద్యశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. గ్రామీణ వైద్యుల సమస్యల కోసం మరిన్ని పోరాటాలు చేయాలని సూచించారు. అనంతరం శాలువలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నియోజకవర్గ గ్రామీణ వైద్యుల సంఘం గౌరవాధ్యక్షుడు షేక్ వలీసాహెబ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యులంతా ఐక్యంగా ఉండాలన్నారు. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారం కోసం ఐకమత్యంతో పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు పల్లెపోగు జాషువ, కోశాధికారి పఠాన్ ఇస్మాయిల్, నాయకులు ఈర్ల కోటేశ్వరరావు, తోంట్ల మస్తాన్‌రెడ్డి, పోలు బాలకోటి, నక్కా వెంకటేశ్వర్లు, బత్తుల కాటంరాజు యాదావ్, తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసు వారి హెచ్చరిక




**(షణ్ముఖ వెలుగు, అర్థవీడు, జూన్ 3)**

ఈ నెల 4 తేదీన (మంగళవారం) జరుగు ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమలు ఉన్నందున ప్రజలు సహకరించాలని ఎస్ఐ అనిత తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలో భాగంగా మండలంలో 144 సెక్షన్, 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నందున నలుగురు, అంతకంటే ఎక్కువగా ఎక్కడ గుమిగుడి ఉండరాదన్నారు. జూన్ 3వ తేదీ రాత్రి నుండి 4వ తేదీ రాత్రి వరకు మండలంలో హొటల్స్ అన్ని షాపులు మూసి వేయవలెనని తెలిపారు. మండలంలో ఎక్కడ గాని బహిరంగ భోజనాలు కానీ, సంబరాలు కాని చేయరాదన్నారు. జూన్ 6వ తేదీ వరకు ఎటువంటి ఉత్సవాలు కానీ, సంబరాలు కాని చేయుటకు అనుమతి లేదన్నారు. ఎవరైనా రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం కానీ బాణాసంచాలు కాల్చడం కానీ చేయరాదని హెచ్చరించారు. కావున మండల ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు.

# పొన్నలూరులో 144 సెక్షన్ అమలు




**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జూన్ 3)**

మండలలోని గ్రామపరిధిలోని ప్రజలకు పొన్నలూరు పోలీస్‌లు పలు సూచనలు చేశారు. సాధారణ ఎన్నికలు 2024 కౌంటింగ్ సందర్భంగా జూన్ 4వ తేదీ పొన్నలూరు మండలంలోని అన్ని గ్రామాలలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని పొన్నలూరు పోలీస్ స్టేషన్ ఎస్సై ఎంవీ రాజేష్ తెలిపారు. ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండడం కానీ.. బాణసంచా కాల్చడం కానీ.. వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించడమైందన్నారు. పొన్నలూరు మండలం పరిధిలోని గ్రామ ప్రజలు పోలీస్ వారి సూచనలను గమనించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. జూన్ 4వ తేదీ నాడు పైన తెలిపిన విధంగా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. పొన్నలూరు మండలం లోని అన్ని వ్యాపార సంస్థలు, షాపులు 3వ తేదీ నుంచి 6వ తేదీ ఉదయం వరకు మూసివేయాలని కోరారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందాం

## వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి వెంకటేశ్వర్లు పిలుపు




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 3)**

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకుందామని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో సోమవారం ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అనేక పోరాటాల ఫలితంగా ఉపాధి హామీ చట్టం సాధించుకున్నామని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లోని కష్టజీవులకు వ్యవసాయ సీజన్ ముగిసిన తర్వాత ఎటువంటి పనులు లేక కరువు బారిన, వలసల బాటన పడుతున్నటువంటి స్థితిలో వారికి పనైనా చూపండి తిండి అయినా పెట్టండని వ్యవసాయ కార్మిక సంఘం దశాబ్దాలుగా అనేక పోరాటాలు సాగించిందని గుర్తు చేశారు. 2005లో వామపక్షాలు పార్లమెంటులో బలంగా ఉన్న సందర్భంలో ఆనాటి ప్రభుత్వాన్ని ఒత్తిడి చేసి ఉపాధి హామీ చట్టాన్ని సాధించడం జరిగిందని తెలిపారు. ఈ చట్టం వచ్చాక గ్రామీణ పేదల కొనుగోలు శక్తి పెరిగిందని, జీవన ప్రమాణాలు కొద్దిగా మెరుగయ్యాయని తెలిపారు. అయితే పెరుగుతున్న జీవన వ్యయం, ధరలతో సామాన్యుల జీవితాలు అస్తవ్యస్తంగా మారుతున్నాయని అన్నారు. గ్రామాల్లో పనులు లేక పట్టణాలకు వలస వచ్చిన పేదలకు కూడా పట్టణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే కేరళ, తమిళనాడు లాంటి రాష్ట్రంలో పట్టణ ఉపాధి హామీ చట్టం అమలు జరుగుతుందని గుర్తు చేశారు. దేశం ఆర్థిక సంక్షోభంలో దశాబ్ద కాలంగా కొనసాగుతూ ఉందని, ఈ సంక్షోభం నుంచి దేశం బయటపడాలి అంటే అశేష ప్రజానీకంగా ఉన్న కష్టజీవుల కొనుగోలు శక్తి పెరగాలని అన్నారు. దేశంలోని అనేకమంది మేధావులు ఉపాధి హామీ చట్టానికి ఏడాదికి రెండు లక్షల కోట్లు కేటాయిస్తే దేశ ఆర్థిక అభివృద్ధి మెరుగుపడుతుందని సూచించినా పాలకులకు పట్టకపోవడం విచారకరమని అన్నారు. రానున్న ఎన్నికల ఫలితాలతో ఏ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చినా ఉపాధి హామీ చట్టాన్ని విస్తరించి నిధులు పెంచడం ద్వారానే దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వాలు ఆ విధంగా స్పందించకపోతే వ్యవసాయ కార్మిక సంఘాలను కదిలించి ఉద్యమాలు చేయటానికి సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వ భూములన్ని కబ్జాకు గురవుతున్నాయని, పేదల చేతుల్లో ఉన్న భూములు కూడా పెత్తందారులు, రాజకీయ నాయకులు అక్రమంగా అడ్డగోలుగా ఆక్రమిస్తున్నారని అన్నారు. పేదలకు అనుకూలంగా ఉన్న చట్టాలు హక్కులను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని దీనికి అడ్డుకట్ట వేసే విధంగా ప్రజా ఉద్యమాలు సాగాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా సీనియర్ నాయకులు జాలా అంజయ్య, కేవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి.రఘురామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు కేజీ మస్తాన్, కంకణాల వెంకటేశ్వర్లు, గుమ్మా భాలనాగయ్య, బడుగు వెంకటేశ్వర్లు, పట్టపు ప్రకాశం, ఉబ్బా వెంకటేశ్వర్లు, పారాబత్తెన శ్రీను, శీలం ఆదినారాయణ, బడుగు జనార్ధన్, ఈదర సుబ్బారావు, పిల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సీనియర్ జర్నలిస్టు వలి పుట్టినరోజు వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, జూన్ 3)**

యర్రగొండపాలెం సీనియర్ జర్నలిస్టు (ప్రజాశక్తి) షేక్ వలీసాహెబ్ 49వ పుట్టినరోజు వేడుకలు



సోమవారం యర్రగొండపాలెంలోని ఆయన కార్యాలయంలో సహచర జర్నలిస్టుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు వలీసాహెబ్ అనేక కథనాలను వెలుగులోకి తీసుకొచ్చి పరిష్కార మార్గం చూపారని కొనియాడారు. హోదాల కోసం కాకుండా సామాజిక స్పృహ, సామాజిక భద్రత, సామాజిక బాధ్యాత కోసం కృషి చేసేవారని కొనియాడారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వెలికి తీస్తూ నిత్యం తాడిత, పీడిత, బడుగు, బలహీన వర్గాల వారికి బాసటగా నిలుస్తూ వారి అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నారని చెప్పారు. అంతే కాకుండా సహచర జర్నలిస్టులకు బాసటగా నిలుస్తూ జర్నలిస్టులకు ఏమైనా సమస్యలు వస్తే వాటి కోసం పోరాడే వ్యక్తి అని పేర్కొన్నారు. అందుకే ఆయనను ఇటు అధికారులు, అటు అన్ని పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు గౌరవిస్తారని తెలిపారు. అటువంటి సీనియర్ జర్నలిస్టు అయిన షేక్ వలీసాహెబ్ అడుగుజాడల్లో వర్ధమాన జర్నలిస్టులు నడవాలన్నారు. అనంతరం కేక్ కట్ చేయించారు. సహచర జర్నలిస్టులకు పంచి పెట్టారు. శాలువలు, పూలమాలలు, బొకేలతో ఘనంగా సన్మానించారు. స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు షేక్ వలీసాహెబ్ మాట్లాడుతూ జర్నలిజం అనేది కత్తిమీద సాములాంటిదన్నారు. హోదా కోసం కాకుండా నిత్యం పేద ప్రజల పక్షాన నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఉప్పలపాటి యేసేబు, మారపాకుల ఆంజనేయులు, సిద్దెల నగేష్, షేక్ నాసర్‌వలి, పులుకులూరి కృష్ణయ్య, ఆవుల యేసుబాబుతో పాటు యర్రగొండపాలెం పట్టణంలోని పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# 8న జాతీయ మెగా లోక్ అదాలత్



**(షణ్ముఖ వెలుగు స్టేట్ బ్యూరో, హైదరాబాద్, జూన్ 3)**

ఈ నెల 8న కరీంనగర్ హుజూరాబాద్ కోర్టుల పరిధిలో జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహించడం జరుగుతుందని కరీంనగర్ జిల్లా న్యాయ సేవ సంస్థ అధికార సంస్థ సెక్రటరీ కె.వెంకటేష్ తెలిపారు. సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ భవనంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ సెక్రెటరీ వెంకటేష్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ ఢిల్లీ , తెలంగాణ న్యాయ సేవ అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లాలో అన్ని కోర్టులలో జూన్ 8న మెగా జాతీయ లోకా అదాలత్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కరీంనగర్ కోర్టులో 10 బెంచులు, హుజురాబాద్ కోర్టులో మూడు బెంచీలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ , కుటుంబ తగాదాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వాహనాల యాక్సిడెంట్ కేసులు, డ్రంకన్ అండ్ డ్రైవ్, పిట్టి కేసులు పరిష్కరించుకునే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 3112 కేసులను గుర్తించామని, ఇందులో 1592 కేసులలో నోటీసులు ఇచ్చామని పేర్కొన్నారు. కక్షిదారులు ఈ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# విద్యుత్‌ఘాతంతో ఆవు మృతి



**(షణ్ముఖ వెలుగు, మరిపెడ ప్రతినిధి, జూన్ 3)**

మరిపెడ మండలం చింతల గడ్డ తండ గ్రామపంచాయతీ పరిధిలోని రేఖ్యా తండాకు రైతు బానోతు రవికి చెందిన ఆవు తండా శివారులోని గడ్డి మేయడానికి వెళ్ళింది. అక్కడ తక్కువ ఎత్తులో ఉన్న ట్రాన్స్ఫార్మర్ వద్ద గడ్డిమేస్తూ తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతిచెందిన ఆవు విలువ రూ.30 వేలు ఉంటుందని రైతు బోరున విలపించాడు.

# సమర్థవంతమైన విధులతో అద్భుత ఫలితాలు

## ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు, సిబ్బంది కృషి అభినందనీయం

## జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్




**(షణ్ముఖ వెలుగు, జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 3)**

జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఇన్సిడెంట్ ఫ్రీగా లోక్ సభ ఎన్నికల నిర్వహణలో పోలీస్ అధికారులు సిబ్బంది యొక్క కృషి అభినందనీయమని జిల్లా ఎస్పీ అన్నారు. స్థానిక విరూపాక్షి గార్డెన్ జిల్లా పోలీసుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల విధుల నిర్వహణలో అధికారులు సిబ్బంది శ్రమించిన తీరు స్ఫూర్తిదాయకంగా నిలిచిందని అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన రోజు నుండి పోలింగ్ ముగిసే వరకు అధికారుల సిబ్బంది క్రమశిక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించడం వల్లే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అవసరమైన ప్రదేశాల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసే తనిఖీలు చేయడం ద్వారా అన్ని రకాల అక్రమ తరలింపులు అడ్డుకోవడం సాధ్యమైందన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న రోజుల్లో విధులను మరింత సమర్థవంతంగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ సందర్భంగా ఇన్సిడెంట్ ఫ్రీ ఎన్నికల నిర్వహణలో కృషి చేసిన అధికారులకు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు వినోద్ కుమార్, భీమ్ రావు, డిఎస్పిలు రవీంద్ర కుమార్, రఘు చంధర్, ఉమా మహేశ్వరరావు, ఐటి కోర్ ఇన్స్పెక్టర్‌లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, లక్ష్మీనారాయణ, రఫీక్ ఖాన్, సిఐలు వేణుగోపాల్, రామ్ నరసింహారెడ్డి, రవి, సురేష్, నవీన్, ఆర్ఐలు జాన్ మియా, రామక్రిష్ణ, వేణు, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు సందర్భంగా పోలీసుల సూచనలు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జూన్ 3)**

ఒంగోలు సబ్ డివిజన్‌లోని ఒంగోలు 1 టౌన్, ఒంగోలు2 టౌన్, ఒంగోలు తాలూకా, కొత్తపట్నం, చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగలుప్పలపాడు, సింగరాయకొండ, టంగుటూరు, జరుగుమల్లి పోలీస్ స్టేషన్స్ పరిధిలోని ప్రజలకు పోలీసు వారు సూచించారు. సాధారణ ఎన్నికలు 2024 కౌంటింగ్ సందర్భంగా జూన్ 4వ తారీఖున ఒంగోలు సబ్ డివిజన్ లోని పైన తెలిపిన పోలీస్ స్టేషన్స్ పరిధిలోని మండలాల్లోని అన్ని గ్రామాల్లో 144 సెక్షన్, ఏపీ 30 పోలీసు యాక్ట్ అమలులో ఉంది . ప్రజలు ఎవ్వరు కూడా గుంపులు గుంపులుగా ఉండడం కానీ.. బాణసందా కాల్చడం కానీ.. వీధుల వెంట గెలుపు సంబరాలను చేసుకోవటం, రంగులు చల్లుకోవడం, సోషల్ మీడియాలో రెచ్చగొట్టే విధంగా వివిధ రకాల పోస్టులు పెట్టడం వంటివి పూర్తిగా నిషేధించడమైందన్నారు. ఒంగోలు సబ్ డివిజన్‌లోని పోలీస్ స్టేషన్స్ పరిధిలోని మండలాల్లోని గ్రామాల్లో ప్రజలు పోలీస్ వారి సూచనలను పాటించి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. ప్రకాశం జిల్లా ఎస్పీ ఆదేశానుసారం జూన్ 4వ తేదీ పైన తెలిపిన విధంగా కాకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఒంగోలు సబ్ డివిజన్ లో గల ఒంగోలు1 టౌన్, ఒంగోలు 2 టౌన్, ఒంగోలు తాలూకా, కొత్తపట్నం చీమకుర్తి, సంతనూతలపాడు, మద్దిపాడు, నాగలుప్పలపాడు, సింగరాయకొండ, టంగుటూరు మరియు జరుగుమల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని వ్యాపార సంస్థలు, షాపులు ఈరోజు సాయంత్రం అనగా 3వ తేదీ నుంచి 6వ తేదీ ఉదయం వరకు మూసివేయాలని కోరారు.

# రక్త బంధం ఆర్గనైజేషన్ నిర్వాహకుడు కన్నా వెంకటేష్ ఆధ్వర్యంలో కర్ణాటక విద్యార్థిని రజిని పుట్టినరోజు సంబరాలు



**(షణ్ముఖ వెలుగు, సూళ్లూరుపేట ఇంచార్జ్, జూన్ 3)**

సత్య సాయి జిల్లా జిల్లా రక్త బంధం ఆర్గనైజేషన్ నిర్వాహకులు కన్నా వెంకటేష్ ఆధ్వర్యంలో రాప్తాడు రూరల్ రామనేపల్లి పరిధిలో సద్గురు బాబా వృద్ధాశ్రమం ఉంటున్న అభాగ్యులకు కర్ణాటక విద్యార్థి రజిని పుట్టినరోజు సందర్భంగా టిఫిన్ పంపిణీ చేస్తూ వారి మధ్యనే పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ప్రతి ఒక్కరు పుట్టినరోజు లేదా శుభకార్యాలు, ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతూ మానవ విలువలు పెంచవచ్చని వారు తెలిపారు. కార్యక్రమంలో కన్నా వెంకటేష్, రజిని,రామంజి,హరి ,సదా తదితరులు పాల్గొన్నారు.

# కాపుల సమస్యలు పరిష్కరించాలి

## రాష్ట్ర కాపు సంఘ నాయకుడు, మాజీ మంత్రి పొంగురు నారాయణను కలిసిన గ్రేటర్ రాయలసీమ కాపు సంఘం నాయకులు, టిడిపి రాష్ట్ర పరిశీలకులు శాసనాల వీరబ్రహ్మం

**(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 3)**





కాపులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాష్ట్ర కాపు సంఘం నాయకులు, నారాయణ విద్యాసంస్థల అధినేత, మాజీ మంత్రి పొంగూరు నారాయణను నెల్లూరులోని ఆయన కార్యాలయంలో కలిసిన గ్రేటర్ రాయలసీమ కాపు సంఘం నాయకులు. ఈ సందర్భంగా డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో జరిగిన శాసనసభ , పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం-జనసేన- బి.జె.పి. కూటమి అభ్యర్థుల విజయం కోసం ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి బలిజ సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు కృషి చేసారు. అధికార పార్టీ దౌర్జన్యాలు, దాడులు, అక్రమ పోలీస్ కేసులు. చట్టవిరుద్ధంగా భూములు, ఆస్తుల స్వాధీనం తదితర అనేక సమస్యలు, ఇబ్బందులకు గడచిన ఐదేళ్ల కాలంలో బలిజ సామాజిక వర్గం గురైనది. అనేక మంది బలిజ ఉద్యోగులు, వృత్తి నిపుణులు, వ్యాపారులు కూడా ఎన్నో ఇబ్బందులకు గురైయ్యారు. అయినప్పటికీ, ఆత్మ విశ్వాసం, ధైర్యంతో రాష్ట్రంలో రాజకీయ మార్పు కోసం బలిజ సామాజిక వర్గం గట్టిగా నిలబడిందన్నారు. శ్రీ పొంగూరు నారాయణ రాజకీయంగా ముందుకు సాగేందుకు బలిజ సామాజిక వర్గం పూర్తి మద్దతు తెలుపుతోందన్నారు. గ్రేటర్ రాయలసీమలోని 6 ఉమ్మడి జిల్లాలలో ఉన్న బలిజ సామాజిక వర్గం ప్రతినిధిగా మీ నాయకత్వాన్ని బలపరుస్తోంది. గత 5 ఏండ్ల కాలంలో అనేక సవాళ్ళు, సమస్యలు మీరు ఎదుర్కొన్న సమయంలో బలిజ సామాజిక వర్గం మద్దతుగా నిలబడిందన్నారు. గ్రేటర్ రాయలసీమలో గణనీయ సంఖ్యలో జనాభా కలిగిన బలిజ సామాజిక వర్గం (ఇతర జిల్లాలలో కాపు, తెలగ పేరుతో) రాజకీయాలలో ఒక నిర్ణయాత్మక ఓటర్ల శక్తిగా ఉంటూ తెలుగుదేశం పార్టీని మొదటి నుంచి బలపరుస్తూ నమ్మకమైన ఓటు బ్యాంకుగా ఉందన్నారు. అయితే, గత కొంత కాలంగా వివిధ కారణాలతో బలిజల సామాజిక స్థితిగతులు దిగజారిపోతున్నాయి. రాజకీయ అవకాశాలకు ఈ సామాజిక వర్గం నాయకులు పూర్తిగా దూరం అవుతున్నారు. సంక్షేమ, అభివృద్ధి పథకాలలో కూడా జనాభా నిష్పత్తి మేరకు వాటా అందడం లేదన్నారు. గ్రేటర్ రాయలసీమలోని 6 ఉమ్మడి జిల్లాలలో (10 నూతన జిల్లాలు) మొత్తం జనాభా 2 కోట్ల 40 లక్షలు కాగా వారిలో బలిజ సామాజిక వర్గం సుమారు 18 శాతంతో 45 లక్షల జనాభా కలిగియుంది. స్థానిక సంస్థలలో సర్పంచ్ మొదలుకొని జడ్.పి., మున్సిపాలిటీలు, వివిధ కార్పోరేషన్లు తదితర సంస్థలలో బలిజలకు రాజకీయ అవకాశాలు కల్పించి సామాజిక న్యాయం చేకూర్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నూతన ప్రభుత్వంలో బలిజలకు న్యాయం చేకూర్చాలి అని డిమాండ్ చేశారు. నూతన ప్రభుత్వములో ప్రతి జిల్లాలో బలిజ సామాజిక వర్గానికి కొన్ని నామినేటెడ్ అవకాశాలు కల్పించాలి. స్థానిక సంస్థలలో సర్పంచ్, యం.పి.టి.సి, జడ్.పి.టి.సి, యం.పి.పి మరియు జడ్.పి చైర్మన్ తదితర పోస్టులలో కనీసం 10 శాతం స్థానాలు కేటాయించాలి. గ్రేటర్ రాయలసీమలోని బలిజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా డెవలప్మెంట్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి. గతంలో అనేక దశాబ్దాలపాటు కులధృవీకరణ పత్రాలు కలిగి బి.సి రిజర్వేషన్ పొందిన గాజుల బలిజ, పెరిక బలిజ, ఈడిగ బలిజ, వాడ బలిజలకు కుల ధ్రువీక కాలము తిరిగి జారీ చేసి రిజర్వేషన్ వర్తింప చేయాలన్నారు. వివిధ హాస్టల్స్, గురుకుల ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, స్టడీ సర్కిల్స్ లలో బలిజ విద్యార్థినీ, విద్యార్థులకు అడ్మిషన్లు కల్పించాలి. యువతకు స్వయం ఉపాధి అవకాశాలకోసం రుణాలు ఇవ్వాలి. కాపు భవను (బలిజ భవన్) సత్వరం పూర్తి చేసి వాటి నిర్వహణకు కులస్థులతో కమిటీలు ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో ప్రముఖ హైకోర్టు న్యాయవాది శివప్రసాద్, వరదరాజులు, తులసిరామ్, వి. కే. విశ్వనాథ్, ఓ.యం.రాందాస్ పాల్గొన్నారు.

# చిన్నపాండూరు పీహెచ్‌సీకి హీరో పరిశ్రమ చేయూత

## రూ.14 లక్షలతో నూతన ఆసుపత్రి భవనంకు ప్రహరీ నిర్మాణం

## ఆసుపత్రి భద్రతకు తోడ్పాటు

## హీరో పరిశ్రమ తోడ్పాటుకు పలువురు స్థానికులు, ఆసుపత్రి వైద్య బృందం అభినందనలు



**(షణ్ముఖ వెలుగు, వరదయ్యపాలెం, జూన్ 3)**

నిరుపేద ప్రజలకు వైద్యం అందించే చిన్నపాండూరు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి సమీపంలోని హీరో మోటార్స్ పరిశ్రమ తోడ్పాటు ఇచ్చిందని, ఆ దశగా హీరో పరిశ్రమ సీఎస్ఆర్ (కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధులు రూ.14 లక్షలతో 190 మీటర్ల మేరకు నాడు- నేడు ద్వారా నూతనం గా నిర్మించిన ఆసుపత్రి భవనంకు భద్రతగా ప్రహరీగోడ, గేట్లను నిర్మింపచేశారు. సోమవారం ఆసుపత్రి వైద్యులు అనిత, లావణ్య, గణాంక్షాది కారి సోమశేఖర్, ఆసుపత్రి నిర్మాణ కాంట్రాక్టర్ సామర్ల హరి సమక్షంలో హీరో పరిశ్రమ ప్రతినిధులు. ప్లాంట్ మ్యానుఫ్యాక్చరింగ్ హెడ్ నిహల్ కౌల్ , ప్లాంట్ హెచ్ఆర్ హెడ్ మనోహర చక్రవర్తి, ప్లాంట్ పిఈ హెడ్ అనుప్ గుప్త, చీఫ్ సెక్యూరిటీ కిరణ్, సివిల్ సెక్టర్ హెడ్ ఆశిష్ కుమార్, ప్లాంట్ పీఎంఓ డాక్టర్ హర్షవర్ధన్, చే నూతన ప్రహరీని సోమవారం ఉదయం లాంఛనంగా ప్రారంభించారు. తొలుత ప్రధాన గేటు వద్ద రిబ్బన్ కట్ చేసి నూతన ప్రహరీని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పరిశ్రమ ప్రతినిధులచే శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి వైద్యులు వైద్య సిబ్బంది హీరో పరిశ్రమ ప్రతినిధులను శాలువా,పూలమాలలతో ఘనంగా సత్కరించి ఆసుపత్రి భద్రతకు, అభివృద్ధికి, సంస్థ ఇచ్చిన తోడ్పాటుకు.. ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలిపారు. పేదలకు వైద్యం అందించే ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు ఎప్పుడు మీ సహాయ సహకారాలను అందించాలని కోరారు. రాత్రివేళల్లో ఆసుపత్రి లో వైద్యం అందించేందుకు విధులు నిర్వహించే మహిళా వైద్య సిబ్బంది భద్రత ప్రశ్నార్థకం ఉందని, అందుకు సంబంధించి పరిశ్రమ నుండి రాత్రి వేళల్లో ఒక సెక్యూరిటీ గార్డెన్ ఏర్పాటు చేసి మా భద్రతకు అండగా నిలవాలని వైద్యాధికారులు, వైద్యసిబ్బంది, పరిశ్రమ ప్రతినిధులకు వినతిపత్రం ద్వారా విన్నవించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన వారు పరిశ్రమ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# అప్రమత్తతే ఎయిడ్స్ నివారణ జీజీహెచ్ సూపరింటిండెంట్ సావిత్రి

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 3)**



అప్రమత్తతతోనే ఎయిడ్స్ వ్యాధిని నివారించవచ్చని మార్కాపురం జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ పి.సావిత్రి అన్నారు. సోమవారం జిజిహెచ్లో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణా సంస్థ ( ఏపిసాక్స్), డాప్కు ఆధ్వర్యంలో జిల్లా గవర్నమెంటు జనరల్ హాస్పిటల్లోని ఏఆర్ కేంద్రంలో ఇండెక్స్ టెస్టింగ్ హెల్పింగ్ డెస్కును సోమవారం జిజిహెచ్ సూపరింటెండెంట్ పి.సావిత్రి ప్రారంభించారు. ఈ సందర్భముగా ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధిగ్రస్థుల జీవిత భాగస్వాములకు వారి పిల్లలకు హెచ్ఐవి పరీక్షలు, ఏఆర్టి కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని హెచ్ఐవి వ్యాధిగ్రస్థులు వినియోగించుకోవాలని సరైన సమయంలో పరీక్షలు చేయించుకోవాలని ఆమె కోరారు. మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ హర్షవర్ధన్రెడ్డి, సి.సాయికిరణ్ రెడ్డిలు మాట్లాడుతూ హెచ్ఐవి వ్యాధికి గురై ఎఆరి మందులు వాడుతున్న వారి జీవిత భాగస్వాములను, వారి పిల్లల హెచ్ఐవి స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందులో భాగంగా హెచ్ఐవి బాధితులకు సమయం మరియు శ్రమను తగ్గించేందుకు ఏఆరి కేంద్రంలోనే ఉచితంగా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించే ఇండెక్స్ టెస్టింగ్ డెస్క్ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరమని వారు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఎంఓ రామచంద్రరావు, డిప్యూటీ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు, ఎఆరి కౌన్సిలర్లు ఎం పోతురాజు, ఎం రామారావు, కె.మహాలక్ష్మి, రాజు, పి.లక్ష్మీరెడ్డి, మహేశ్వరి, లక్ష్మీదేవి, డేటా మేనేజర్లు శ్రీనివాసులు, ఎన్.మురళీ, విహాన్ ఓఆర్ డబ్ల్యు చంద్రావతి, వైఆర్ కేర్ లక్ష్మి సిహెచ్ఎస్ నరేష్,షేరిండియా డేటా ఆపరేటర్ ఎం.వెంకటేశ్వర్లు, వెంకటపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళి

## అనుసరించి నడుచుకోవాలి

## టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 3)**



నేడు వెలువడే ఎన్నికల ఫలితాలు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమావళిని అనుసరించి పోలీస్ అధికారుల ఆదేశాలను అనుసరిస్తూ నడుచుకోవాలని టిడిపి మండల అధ్యక్షుడు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కూటమి అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 140 మంది పైగా కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం స్థాపిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# రేపు వ్యాపార సంస్థలు బంద్



**(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 3)**

పామూరు మండలం, పట్టణంలోని అన్ని వ్యాపార సముదాయాలు, రెస్టారెంట్లు,హెటల్స్ మూసివేయాలని పామూరు ఎస్ఐ ఎం సైదుబాబు విజ్ఞప్తి చేశారు. కౌంటింగ్ సందర్భంగా శాంతిభద్రతలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పట్టణంలో, మండలంలో ఎటువంటి ర్యాలీలు కానీ, బాణాసంచా కాల్చడం కానీ, రంగులు చల్లుకోవడం నిషేదించినట్లు ఆయన తెలిపారు. రేపు జరగబోయే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ప్రజలందరు శాంతిభద్రతల విషయంలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అల్లర్లు సృష్టించడం కానీ, వివాదాలకు ప్రేరిపించటంగాని, గుంపులు గుంపులుగా తిరగడం గాని, సోషల్ మీడియా లో విద్వేషాలు రెచ్చగొట్టే లాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# టీడీపీ కూటమి అధికారంలోకి రాబోతుంది

## రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్ధన్

**(షణ్ముఖ వెలుగు, పామూరు, జూన్ 3)**



నేడు వెలువడే ఎన్నికల ఫలితాలు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరు ఎన్నికల నియమాలని అనుసరించి పోలీస్ అధికారుల ఆదేశాలను అనుసరిస్తూ నడుచుకోవాలని కోటపాటి జనార్ధన్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా టిడిపి కూటమి అధికారంలోకి రాబోతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. 140 మంది పైగా కూటమి అభ్యర్థులు విజయం సాధించడం ఖాయమని ఆయన అన్నారు. రాష్ట్రంలో నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కూటమి ప్రభుత్వం స్థాపిస్తుందని ఆయన తెలిపారు.

# మెట్‌పల్లి సీఐ ఎస్ఐలకు ప్రశంస పత్రాలు




**(షణ్ముఖ వెలుగు, మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 3)**

గడిచిన పార్లమెంట్ ఎలక్షన్ లో మెట్ పల్లి లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా ఎన్నికలు జరగడంలో ఉత్తమ ప్రతిభ కనబర్చినందుకు మెట్ పల్లి సీఐ నవీన్ కుమార్ ఎస్ ఐ చిరంజీవి గార్లకు జగిత్యాల లో జరిగిన జగిత్యాల పోలీస్ ఆత్మీయ సమ్మేళనంలో జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.

# మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములకు నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు



(షణ్ముఖ వెలుగు, మెట్‌పల్లి ప్రతినిధి, జూన్ 3)

మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే దివంగత కొమిరెడ్డి రాములు జయంతి సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలోని కొమిరెడ్డి రాములు స్వగృహంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు జువ్వాడి కృష్ణారావు పాల్గొని కొమిరెడ్డి రాములు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట మెట్‌పల్లి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అల్లూరి మహేందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తీపిరెడ్డి అంజిరెడ్డి, గోరుముంతల ప్రవీణ్, సురభి అశోక్, ప్రసాద్, బాశెట్టి హరీష్, పెంట ప్రణయ్, పరందాం, షేర్ రాజు, తదితరులు ఉన్నారు.

# ఘనంగా బూరం సంజీవ్ జన్మదిన వేడుకలు



(షణ్ముఖ వెలుగు, మెట్‌పల్లి ప్రతినిధి, జూన్ 3)

టీయూడబ్ల్యూజె (ఐ జె యూ) ప్రింట్ మీడియా మెట్ పల్లి జనరల్ సెక్రటరీ ప్రజాకలం దినపత్రిక జిల్లా స్టాప్ రిపోర్టర్ బూరం సంజీవ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం మెట్ పల్లి లో ఘనంగా నిర్వహించారు. బూరం సంజీవ్ పుట్టినరోజు సందర్భంగా పలువురు రాజకీయ నాయకులు బూరం సంజీవ్ తో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయు ప్రింట్ మీడియా ఉపాధ్యక్షుడు మహమ్మద్ అజీమ్ మక్సూద్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మెట్ పల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బర్ల సాయన్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహమ్మద్ షాకిర్ సిద్ధికి హుస్సేన్ బర్ల ప్రదీప్, బర్ల దిలీప్ పానుగంటి మహేందర్ బర్ల వినోద్ బర్ల ప్రదీప్ మున్సిపల్ లైసెన్స్ సర్వేయర్ మసూద్ అలీ, గోరుమంతుల రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 14వ మెట్‌పల్లి మురళీ శ్రీకృష్ణ ఆలయ వార్షికోత్సవం



(షణ్ముఖ వెలుగు, మెట్‌పల్లి ప్రతినిధి, జూన్ 3)

మెట్‌పల్లి పట్టణంలో శ్రీ మురళీకృష్ణ ఆలయ 14వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మైలారపు లింబాద్రి దంపతులు పుల్లూరు జగదీశ్వర్ దంపతులు పాల్గొని కృష్ణ భగవాన్ కి పూజలు అభిషేకాలు చేశారు. కార్యక్రమంలో చైతన్య స్రవంతి పుస్తకాన్ని ఆవిష్కరించి భక్తులకు అందజేశారు.

# కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడు నరేష్ దారుణ హత్య

(షణ్ముఖ వెలుగు, జగిత్యాల జిల్లా ప్రతినిధి, జూన్ 3)



కాంగ్రెస్ పార్టీ జీవన్ రెడ్డి అనుచరుడు నరేష్ దారుణ హత్యకు గురయ్యారు. నిజామాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడైన ధర్మారం మండలం కటికెనపల్లికి చెందిన రేండ్ల నరేష్ ఆదివారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యారు. తీవ్ర గాయాలైన నరేష్ ను హుటాహుటిన కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ నరేష్ సోమవారం తెల్లవారుజామున మృతి చెందారు.

# నేతల భవితవ్యం తేలేది నేడు మరికొన్ని గంటల్లో ఉత్కంఠకు తెర

(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 3)



సార్వత్రిక ఎన్నికల పోలింగ్ అనంతరం నేడు మంగళవారం ఉదయం 8గంటలకు కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుండడంతో రాజకీయ పార్టీల నేతల భవితవ్యం మరికొన్ని గంటల్లోనే తేలనుంది. మే 13వ తేదీన రాష్ట్రంలో నాలుగో విడత పోలింగ్ పూర్తయిన నాటి నుంచి నేటి వరకు ప్రధాన పార్టీ నేతలు అంతా ఓటర్ల తీర్పుపై ఉత్కంఠతతోనే కాలం గడిపారు. ఈ నెల ఒకటో తేదీన సార్వత్రిక ఎన్నికల చివరి దశైన ఏడో విడత పోలింగ్ పూర్తికాగానే ఆరోజు సాయంత్రం 6:30 నిమిషాలు పైన ఇబ్బడి ముబ్బడిగా ఎగ్జిట్ పోల్స్ వెలుగు చూశాయి. దీంతో ఎగ్జిట్ పోల్ కోసం ఎదురుచూసిన నేతలకు మిశ్రమ స్పందన లభించింది. ఇందుకు సంబంధించి అధిక సంఖ్యలో ఎగ్జిట్ పోల్స్ అన్ని కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమికి అధికారం కట్టబెట్టాయి. రెండు మూడు ఎగ్జిట్ పోల్స్ అందుకు భిన్నమైన తీర్పును వెలువరించాయి. ఈ మిశ్రమ ఎగ్జిట్ పోల్స్ తో ఆయా పార్టీ నేతల్లోనూ, కార్యకర్తల్లోనూ కొంత సందిగ్ధత కనిపించింది. ఈ సందిగ్ధతకు.. ఓట్ల లెక్కింపు చరమగీతం పలకనుంది. దీంతో పందెం రాయుళ్లలో కొందరిలో ఉత్సాహం. మరికొందరిలో నైరాశ్యం కనిపిస్తుంది. ఏది ఏమైనా ఓట్ల లెక్కింపు సమీపించే సరికి అన్ని ప్రధాన రాజకీయ పార్టీ నేతలు వారి వారి భవితవ్యాలను తెలుసుకునేందుకు తీవ్రంగానే ఎదురుచూడడం వారి వంతు అయింది. ఇది ఇలా ఉండగా అన్ని నియోజకవర్గాల్లో ప్రధాన రాజకీయ పార్టీలు వారి నేతలకు వచ్చే ఓట్లు లెక్కింపులలో వచ్చే ఓట్లతో బేరీజు వేసుకునేలా వారి వారి స్థాయిలో గణాంకాలను రూపొందించుకుంటున్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా మాజీ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి ఏ ఏ మండలాల్లో.. ఏఏ గ్రామాలలో ఏ పోలింగ్ బూత్‌లలో మెజార్టీ వస్తుందో ఆ పార్టీ నేతలు అభిమానులు పట్టికలు రూపొందించుకుంటున్నారు. అదే తరహాలో అధికార పార్టీ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్ రెడ్డి అనుచరులు సైతం వారి వారి లెక్కల్లో మునిగి తేలుతున్నారు. మొత్తం మీద మరికొన్ని గంటల్లో అసలు లెక్కలు బయటపడే సమయం ఆసన్నం కావడంతో ఊహాగానాలు.. లెక్కలు.. తీసివేతలు అన్ని పటాపంచలు కానున్నాయి.

# రైస్ కాలేజీ వద్ద ట్రాఫిక్ మళ్లింపు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జూన్ 3)

నాలుగో తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ ఉండడంతో, కౌంటింగ్ రైస్ కాలేజ్ వద్ద ఉండడంతో నేషనల్ హైవే పై వచ్చే వాహనాలను డైవర్షన్ చేసి ట్రాఫిక్‌ను అధికారులు మళ్లించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు పడుతూ, కౌంటింగ్ సంబంధించిన ఏర్పాట్లు ఏర్పాట్లు చేశారు.





# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే మందుల ఆర్థిక సాయం

(షణ్ముఖ వెలుగు, అడ్డగూడూరు ప్రతినిధి, జూన్ 3)

అడ్డగూడూరు మండలం రేపాక (డి) గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిప్పలపల్లి యాదగిరి తండ్రి ఈదయ్య మరణించారు. ఎమ్మెల్యే మందుల సామేలు మృతుని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరూ సంయమనం పాటించి, పోలీసులకు సహకరించండి

## మార్కాపురం డీఎస్పీ బాలసుందర్రావు




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, జూన్ 3)

సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు వివిధ పార్టీల శ్రేణులు నేడు జరగనున్న సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో ఎటువంటి అల్లర్లకు గొడవలకు తావు లేకుండా ఉండేందుకు స్వచ్ఛందంగా నేడు నిర్వహించుకోనున్న పనులను ఒక్కరోజు వాయిదా వేసుకోవాలని ప్రజలకు డీఎస్పీ బాలసుందర్రావు సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో పోలీస్ బందోబస్తు విస్తృతంగా చేపట్టడం జరిగిందని, అలాగే మొబైల్ వాహనాలు డ్రోన్ కెమెరాలతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, ఎవరైనా పోలీస్ వారికి వ్యతిరేకంగా ప్రవర్తించినచో అట్టివారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# నేడే ఎంపీ ఎలక్షన్ల ఫలితాలు భువనగిరి ఎంపీగా గెలిచేది ఎవరో ?



(షణ్ముఖ వెలుగు, అడ్డగూడూరు ప్రతినిధి, జూన్ 3)

మే 13న జరిగిన ఎంపీ ఎన్నికలలో గెలుపు కోసం మూడు ప్రధాన పార్టీల మధ్యనే పోటీ కొనసాగుతుంది. ఎంపీ ఎలక్షన్ల ఫలితాలలో ఎంపీగా ఏ పార్టీ అభ్యర్థి గెలవబోతున్నారనేది నేటితో తేలపోతున్నది. సిట్టింగ్ స్థానం నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ పార్టీ, తొలిసారిగా గెలవాలని బిజెపి పార్టీ మరోసారి గెలుపు కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా క్యామ మల్లేష్, బిజెపి పార్టీ అభ్యర్థిగా బూర నరసయ్య గౌడ్ పోటీలో ఉన్నారు. నేడు తేలనున్న ఎంపీ ఎలక్షన్ల ఫలితాల్లో భువనగిరి గడ్డమీద మా పార్టీ జెండా ఎగురుతుంది. మా పార్టీ అభ్యర్థి ఎంపీగా గెలవబోతున్నారని ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# కౌంటింగ్ సందర్భంగా జిల్లా పోలీసు అధికారులకు బ్రీఫింగ్

## జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్




(షణ్ముఖ వెలుగు, నెల్లూరు, జూన్ 3)

సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఉమేష్ చంద్ర కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్ బ్రీఫింగ్ నిర్వహించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌంటింగ్, చుట్టుపక్కల పరిసరాలు, పార్కింగ్ ఏరియాలను సెక్టార్లుగా విభజించి నిర్వహించాల్సిన విధులను క్షుణ్ణంగా వివరించారు. కౌంటింగ్ ప్రక్రియకు పటిష్ఠ భద్రత నడుమ సర్వం సన్నద్ధం చేశామన్నారు. మూడంచెల భద్రత, రూఫ్ టాప్ బందోబస్తు ఏర్పాటుతో పాటు సాయుధ బలగాల ద్వారా ఫుట్



పెట్రోలింగ్ పార్టీ, మొబైల్ పార్టీలను మోహరించి నిరంతరం పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ పటిష్టంగా అమలు చేయాలి. రౌడీ షీటర్స్, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. జూన్ 3 సాయంత్రం 6 గంటల నుండి 5 వ తేది ఉదయం వరకు డ్రైడే ను నిక్కచ్చిగా అమలు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు రోజుల పాటు నాకా బందితో పాటు లాడ్జీలు, హోటల్స్ తనిఖీలు నిర్వహించాలని ఆదేశాలిచ్చారు. ప్రతి ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్స్ వద్ద ఏర్పాటు చేసి ఉన్న యాక్సిస్ కంట్రోల్ ల ద్వారా ప్రతి ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి, రిటర్నింగు అధికారి జారీ చేసిన అనుమతి పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి కౌటింగ్ కేంద్రాల్లోకి అనుమతించాలన్నారు. కౌంటింగు కేంద్రాలకు విచ్చేసే కౌంటింగు ఏజంట్ల వాహనాలను ప్రత్యేకంగా నిర్ధేశించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు పార్కింగ్ చేయించాలన్నారు. కౌంటింగ్ పరిధిలో ట్రాఫిక్ రెగ్యులేషన్, వాహనాల పార్కింగుకు ప్రత్యేకంగా చర్యలు చేపట్టాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో అల్లర్లు, ఘర్షనలకు పాల్పడే వ్యక్తులను ఎస్పీ ఆదేశాల మేరకు వెంటనే పికప్ వాహనాలలో ఎక్కించాలన్నారు. అందరూ సమయపాలన పాటిస్తూ, ప్రతి ఒక్కరు ఐడి కార్డు, విజిల్, డ్యూటీ పాస్ పోర్ట్‌లతో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరుగా వుండాలన్నారు. ఎవరైనా అలసత్వం ప్రదర్శించిన, గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. అందరూ మాన్ పాక్స్, పబ్లిక్ అడ్రెస్స్ సిస్టంను విరివిగా ఉపయోగించి కమ్యునికేషన్ గ్యాప్ లేకుండా చూసుకోవాలన్నారు. ఇతర విభాగాలతో సమన్వయము చేసుకుంటూ, కౌంటింగ్ ప్రక్రియ కూడా సజావుగా శాంతియుతంగా పూర్తి చేసేందుకు కౌంటింగ్ బందోబస్తులో పాల్గొన్న ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, అడిషనల్ ఎస్పీ (ఏఆర్) శ్రీనివాసరావు, సిఐడి అడిషనల్ ఎస్పీ, డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు, ఇతర బందోబస్తు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# ‘పుష్ప 2’ విషయంలో ఆ బాధలేదు అజయ్ ఘోష్



ప్రముఖ దర్శకుడు సుకుమార్ తన జీవితాన్ని మార్చారని నటుడు అజయ్ ఘోష్ తెలిపారు. ఒకానొక దశలో తన కెరీర్ అయిపోయిందనుకున్నానని, అప్పుడు సుకుమార్ఇచ్చిన అవకాశంతో మళ్లీ ఫామ్‌లోకి వచ్చానని తెలిపారు. తాను ప్రధాన పాత్ర పోషించిన ‘మ్యూజిక్ షాప్ మూర్తి’ ప్రచారంలో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో గతాన్ని గుర్తుచేసుకున్నారు. “అందరికీ సుకుమార్ ఓ దర్శకుడు. నా దృష్టిలో ఆయన డైరెక్టర్ కాదు.. నేనేంటో నాకు తెలిసేలా చేసిన గురువు. కొవిడ్ బారిన పడ్డాక కెరీర్ ముగిసిపోయిందని అనుకున్నా. ‘పుష్ప’ (%ఆతిరీనీచీబి%)లో నటించేందుకు సుకుమార్ అడగ్గా నా వల్ల కాదని చెప్పా. అయినా వదలకుండా నాతో అరగంట మాట్లాడారు. ఆ మోటివేషన్‌తో వెంటనే చిత్రీకరణకు హాజరయ్యా” అని పేర్కొన్నారు.

**ప్రతి సన్నివేశం అభిమానులకు ట్రీటే: డైరెక్టర్ శంకర్ ఆసక్తికర వ్యాఖ్యలు**

‘పుష్ప 2’లో మీ క్యారెక్టర్ లేకపోవడం బాధగా ఉందా? అనే ప్రశ్నపై స్పందిస్తూ.. “నాకు ఎలాంటి బాధ లేదు. ‘పుష్ప 2’ గురించి ఎవరైనా ప్రస్తావించాల్సి వస్తే కచ్చితంగా ‘పుష్ప’ గురించి మాట్లాడాల్సిందే. పార్ట్1 గురించి చర్చిస్తే కొండారెడ్డి (ఆయన పోషించిన పాత్ర పేరు) ఉండాల్సిందే. నా కోసం మరో చిత్రంలో అద్భుతమైన పాత్ర సృష్టిస్తారు సుకుమార్” అని అన్నారు. రామ్ చరణ్ ‘గేమ్ ఛేంజర్’, పవన్ కల్యాణ్ ‘ఓజీ’ సినిమాల్లో కీలక పాత్రలు పోషిస్తున్నట్టు తెలిపారు. ఇరవయ్యేళ్ల వయసులో కన్న కలలు, లక్ష్యాల కోసం యాభయ్యేళ్ల మూర్తి చేసిన ప్రయాణం ఎలా సాగింది? అన్న కథాంశంతో ‘మ్యూజిక్ షాప్ మూర్తి’ సినిమా రూపొందింది. హీరోయిన్ చాందినీ చౌదరి కీలక పాత్ర పోషించారు. శివ పాలడుగు దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# నా కెరీర్‌లో కఠినమైన చిత్రమిదే



సీనియర్ నటి ప్రీతి జింటా.. ఆరేళ్ల విరామం తరవాత ‘లాహోర్: 1947’తో తెరపైకి రావడానికి సిద్ధమవుతోంది. సన్నీ దేవోల్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ చిత్రాన్ని రాజ్‌కుమార్ సంతోషి తెరకెక్కిస్తున్నారు. అగ్రకథానాయకుడు ఆమిర్ ఖాన్ తన బ్యానర్‌లో దీన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాలోని ప్రీతి పాత్రకు సంబంధించిన చిత్రీకరణ పూర్తైంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. ఇన్‌స్టా వేదికగా ఓ వీడియోను పంచుకుంది. “విజయవంతంగా నా పాత్రకు సంబంధించిన షూటింగ్ ముగిసింది. 1947లో లాహోర్‌లో జరిగిన సంఘటనల్ని అద్భుతంగా తీర్చిదిద్దుతోంది చిత్రబృందం. నా జీవితంలో ఇప్పటి వరకు నేను నటించిన ప్రాజెక్టుల కన్నా కఠినమైన చిత్రమిది.

నాకు సహకరించిన నటీనటులు, చిత్రబృందానికి ధన్యవాదాలు. అభిమానులకు ఈ సినిమా కచ్చితంగా నచ్చుతుందని ఆశిస్తున్నాన”ని రాసుకొచ్చింది.

# స్వచ్ఛమైన ప్రేమకథలో వామిక..


త్వరలో ‘బేబీ జాన్’తో తెరపై సందడి చేయడానికి ముస్తాబవుతోంది బాలీవుడ్ నాయిక వామికా గబ్బి. ప్రస్తుతం వరుస సినిమాలతో తీరిక లేకుండా గడుపుతున్న ఈ భామ.. రాజ్‌కుమార్ రావ్‌తో కలిసి ‘భూల్ చుక్ మాఫ్’ అనే చిత్రంలో నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ రొమాంటిక్ ప్రేమకథను కరణ్ శర్మ తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా చిత్రీకరణను త్వరలో ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. “మరికొద్ది రోజుల్లో ఈ చిత్ర షూటింగ్ ప్రారంభమవుతుంది.

దీనికోసం ఇప్పటికే వామిక, రాజ్‌కుమార్ వారణాసికి వచ్చేశారు. ఓ స్వచ్ఛమైన ప్రేమకథతో రూపొందుతున్న ఈ ప్రాజెక్టును మడాక్ ఫిల్మ్స్ నిర్మిస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన వివరాల్ని అధికారికంగా ప్రకటించనుంది చిత్రబృందం” అని సన్నిహిత వర్గాలు తెలిపాయి.




# ఉత్పల దేవి విచ్చేసిందహో

‘సామజవరగమన’, ‘ఓం భీమ్ బుష్’ చిత్రాలతో వరుస విజయాలందుకుని జోరు మీదున్నారు శ్రీవిష్ణు. ఇప్పుడాయన హీరోగా హసిత్ గోలి తెరకెక్కిస్తున్న చిత్రం ‘స్వాగ్’. టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. రీతూ వర్మ కథానాయిక. మీరా జాస్మిన్ ముఖ్య పాత్ర పోషిస్తోంది. ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్‌లుక్‌ను చిత్ర బృందం ఆదివారం విడుదల చేసింది. మీరా అందులో రాణి ఉత్పల దేవిగా కనిపించారు. “ఆమె సానుభూతి స్వభావం, మంచితనం కారణంగా సింహాసనాన్ని కోల్పోయింది” అంటూ ఆ ప్రచార చిత్రానికి జోడించిన వ్యాఖ్య ఆసక్తి రేకెత్తించేలా ఉంది. “ఇదొక వినూత్నమైన కథాంశంతో రూపొందుతోన్న చిత్రం. ఆద్యంతం వినోదాత్మకంగా ఉంటుంది” అని చిత్రవర్గాలు తెలిపాయి. సంగీతం: వివేక్ సాగర్, ఛాయాగ్రహణం: వేదరామన్ శంకరన్.



# ఆఖరి అంకంలోకి

‘గేమ్ ఛేంజర్’ను ముగించేందుకు సిద్ధమవుతున్నారు రామ్‌చరణ్. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న ఈ పాన్ ఇండియా సినిమాని శంకర్ తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. దిల్‌రాజు నిర్మిస్తున్నారు. కియారా అడ్వాణీ కథానాయిక. అంజలి, ఎస్.జె.సూర్య, శ్రీకాంత్



తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్ర కొత్త షెడ్యూల్ ఈవారం నుంచి రాజమండ్రిలో మొదలు కానున్నట్లు సమాచారం. దాదాపు వారంపాటు సాగనున్న ఈ షెడ్యూల్‌తో మొత్తం చిత్రీకరణ పూర్తి కానుందని తెలిసింది. దీపావళి కానుకగా అక్టోబరు నెలాఖరున విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబవుతోన్న ఈ చిత్రంలో చరణ్ రెండు కోణాలున్న పాత్రలో కనువిందు చేయనున్నారు. తమన్ సంగీతమందిస్తుండగా.. తిరు ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు.

# విడుదలకు సిద్ధం... యేవమ్

చాందినీ చౌదరి, వశిష్ఠ సింహా, భరత్‌రాజ్, అషురెడ్డి ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం ‘యేవమ్’. ప్రకాశ్ దంతులూరి దర్శకత్వం వహిస్తున్నారు. నవదీప్, పవన్ గోపరాజు నిర్మాతలు. జూన్ 14న ప్రేక్షకుల ముందుకు రానుందీ చిత్రం. దర్శకుడు మాట్లాడుతూ “మహిళ సాధికారికతని చాటి చెప్పే చిత్రమిది. ప్రతి పాత్ర అర్థవంతంగా, కొత్తగా ఉంటుంది. విభిన్నమైన కథ, కథనాలు సినిమాకి ప్రధాన ఆకర్షణ” అన్నారు. నేరం చుట్టూ సాగే ఈ చిత్రంలో గోపరాజు రమణ, దేవిప్రసాద్, కల్పిత తదితరులు నటించారు. ఛాయాగ్రహణం: ఎస్.వి.విశ్వేశ్వర్, సంగీతం: కీర్తన శేషు, నీలేశ్ మందలపు, కూర్పు: సుజనా అడుసుమిల్లి.




# ఆయన మాపై పెట్టిన నమ్మకమే ‘భారతీయుడు 2’ : కమల్‌హాసన్

‘భారతీయుడు 2’తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కమల్‌హాసన్. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే.

‘భారతీయుడు 2’తో సినీప్రియుల్ని అలరించేందుకు సిద్ధమవుతున్నారు కమల్‌హాసన్. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని శంకర్ తెరకెక్కించిన సంగతి తెలిసిందే. 28ఏళ్ల క్రితం వీళ్లిద్దరి కలయికలో వచ్చిన విజయవంతమైన సినిమా ‘భారతీయుడు’కు కొనసాగింపుగా రూపొందింది. లైకా ప్రొడక్షన్స్, రెడ్ జెయింట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. కాజల్ కథానాయిక. రకుల్‌ప్రీత్ సింగ్, సిద్ధార్థ్, బ్రహ్మానందం తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా జులై 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చెన్నైలో ఇటీవల పాటల విడుదల వేడుక నిర్వహించారు. శింబు, లోకేశ్ కనగరాజ్, నెల్సన్, ఏఎం రత్నం తదితరులు అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా హీరో కమల్‌హాసన్ మాట్లాడుతూ.. “28 ఏళ్ల క్రితం నేను శివాజీ గణేశన్‌తో ఓ సినిమా చేద్దామనుకుంటున్న సమయంలోనే శంకర్ ‘భారతీయుడు’ కథతో నా దగ్గరకు వచ్చారు. ఆ కథలు రెండూ కొంచెం దగ్గరగా ఉండటంతో శివాజీ గణేశన్‌కు చెప్పా. ఆయన ‘శంకర్‌తోనే సినిమా చేయండి.. మనం ఇప్పటికే ఎన్నో చిత్రాలు కలిసి చేశామ’ని నాతో అన్నారు. ఆ ఒక్క మాట, నమ్మకంతో ‘భారతీయుడు’ చేశా. అప్పట్లోనే నేను సీక్వెల్ చేద్దామని అడిగా. కానీ, శంకర్ కథ రెడీగా లేదన్నారు. మళ్లీ 28ఏళ్లకు ‘భారతీయుడు 2’ చేశాం. నిర్మాత సుభాస్కరన్ వల్లే ఈ చిత్రం ఇక్కడి వరకు వచ్చింది. ఆయన మాపై పెట్టిన నమ్మకమే ఈ సినిమా. అనిరుధ్ దీనికి అద్భుతమైన సంగీతమందించారు” అన్నారు. “భారతీయుడు తాత మంచి వాళ్లకు మంచివాడు.. చెడ్డవాళ్లకు చెడ్డవాడు. కమల్‌హాసన్ 360డిగ్రీల కంటే ఒక డిగ్రీ ఎక్కువ నటించే సత్తా ఉన్న నటుడు. 70 రోజుల పాటు మేకప్‌తో నటించారు. ఆయన లాంటి నటుడు ప్రపంచంలోనే లేరు. తనతో ‘భారతీయుడు 2’, ‘భారతీయుడు 3’ చేయడం ఆనందంగా ఉంది. ఈ రెండూ ‘భారతీయుడు’ కంటే పెద్ద హిట్ అవుతాయి” అన్నారు దర్శకుడు శంకర్. ఈ కార్యక్రమంలో అనిరుధ్, బాబీ సింహా, గుల్షన్ గ్రోవర్, జ్ఞానాంబిక, బ్రహ్మానందం, రకుల్, కాజల్ తదితరులు పాల్గొన్నారు.



On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL 16448. e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com